స్థాపితము 1926 రిజిస్టర్ నెం. ఎ- 92

# గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి, ఎం.ఏ

సంపుటి 16 • సంచిక 58 | హైదరాబాద్ 2-3-63 శనివారం | 4 పేజీలు 7 నయాపైసలు

**కృష్చేవ్‌తో శ్రీ ఆర్.కె.నెహ్రూ సంతనాలు**

మాస్కో, మార్చి 1

భారత విదేశాంగశాఖ ప్రధానకార్యదర్శి శ్రీ ఆర్.కె. నెహ్రూ నేడు రష్యా ప్రధాని కృష్చేవ్‌తో 90 నిమిషాలపాటు సంతనాలు జరిపారు. ఈ చర్చలు స్నేహపూర్వకముగా ప్రయోజనకరముగా ఉన్నాయని భారత రాయబార కార్యాలయ ప్రతినిధి అన్నారు. రాయబారి శ్రీ టి.ఎన్. కౌల్‌తోసహా శ్రీ ఆర్.కె.నెహ్రూ క్రెమ్లిన్‌లో నేడు రష్యా అధ్యక్షునికూడ కలిశారు. గత రాత్రి ఇక్కడికిచేరిన శ్రీ ఆర్.కె.నెహ్రూ రష్యా ఆర్థిక సహాయాన్నిగురించి చర్చలు పూర్తిచేసుకొని ఆదివారము వారు ఢిల్లీకి బయలుదేరుతారు.

**మల్లీల తుదివేలం అమ్మకం**

మోతీమార్కెట్ ఎదుట సిమెంట్ రోడ్ పైన చౌరస్తాలో గల 8 మల్లీలు నెం. 230/4 నుండి 232/6 వరకు గల వాటిని 1988 మార్చి 8 ఆదివారం ఉ॥ 10-0 గం॥ వేలం వేయబడును. ఆదేరోజు సా॥ 8-0 గం॥ ముర్‌గన్ మసీదు చౌక్ వెనుక గల 2 మల్లీలు నెం. 900/20 నుండి 905/4 వేలం వేయబడును.

ఈ ఆస్తులు మంచి లాభసాటి అయినవి.

ఆర్. ఆర్: ఆక్షనీర్స్ (రిజిస్టర్డ్)

తోప్‌ఖానా ఉస్మాన్‌గంజ్ ఎదుట, హైదరాబాద్- (ఆం. ప్ర.)

(B. A. P.)

# గాంధీయుగప్రతీక, ధన్యజీవి డా. ప్రసాద్‌కు భక్త్యంజలి

## స్వాతంత్ర్య వైతాళికునికి నగర సభలో శ్రద్ధాంజలి

### రాజేన్‌బాబు మృతికి సంతాప సూచకంగా అన్ని రంగాల్లోనూ హడ్తాల్

హైదరాబాద్, మార్చి 1

మాజీరాష్ట్రపతి డా॥ రాజేంద్రప్రసాద్ మరణవార్త నగరములో అన్ని రంగాలవారినీ సంతప్తులను కావించింది. నగరంలో దుకాణాలు, బ్యాంకులు, సినిమాలు, విద్యా సంస్థలు, కార్యాలయాలూ అన్నీ మూసివేయబడ్డాయి. నగర కాంగ్రెసు కమిటి ఆధ్వర్యాన గాంధీభవన్ మైదానంలో జరిగిన బహిరంగ సభలో డా॥ ప్రసాద్‌కు శ్రద్ధాంజలి సమర్పించబడింది.

ఈ బహిరంగ సభకు ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి అధ్యక్షత వహించారు. దేశానికి డా॥ రాజేంద్రప్రసాద్ సేవలను ప్రస్తుతిస్తూ ఆయన జీవిత విశేషాలను స్మరిస్తూ ఆర్థిక మంత్రి శ్రీ బత్తా నందరెడ్డి, కమ్యూనిటీడెవలప్‌మంత్రి శ్రీ మీరహ్మదలిఖాన్, సమాచార మంత్రి శ్రీ పి-వి- నరసింహారావు, పండిత నరేంద్రజీ, శ్రీమతి సంగంలక్ష్మీబాయి (ఎం-పి-)లు ప్రసంగించారు-

రాజేన్‌బాబు రాజ్యాంగ అధ్యక్షులు శ్రీసంజీవరెడ్డి అన్నారు- ఆయన గాంధీయుగానికి చిహ్నమైనాయనని శ్రీ బత్తా నందరెడ్డి పేర్కొన్నారు- రాజేన్ [illegible] వితరణశీలత, సర్వస్వ [illegible] సాధనలను యువతరం వారు అలవరచుకోవాలని మీరహ్మదలీఖాన్ ఉద్బోధించారు-

భారతస్వాతంత్ర్య వైతాళికుడుగా రాజేన్‌బాబు దేశానికి కాంగ్రెసుకు, స్వాతంత్ర్యోద్యమానికి కావించిన సేవను పేర్కొంటూ సంతాప తీర్మానము ఆమోదించబడింది-

నేడు నగరమంతటా పూర్తిహడ్తాల్ జరిగింది- ప్రభుత్వకార్యాలయాలే కాక అనేక దుకాణాలు, హోటళ్ళు, బ్యాంకులు, వివిధ సంస్థల కార్యాలయాలూ, మార్కెట్లు మూసివేయబడ్డాయి- నేడు ఫిలిం ఎగ్జిబిటర్లసంఘం నిర్ణయం ప్రకారము సినిమాలుకూడా నడుపబడలేదు- జూబ్లిహిల్లోజరుగవలసి ఉన్నబహుమతి కాండ్లుడ్రా రేపు ఉదయము 9 గంటలకు వాయిదా వేయబడింది- పాఠశాలలన్నీమూసివేశారు- రాష్ట్ర గవర్నర్ శ్రీ నగేశ్ తన సంతాపాన్ని బిహార్‌గవర్నరుకు తంతి ద్వారా పంపారు.

పి-ఎస్-పి- నగర కౌన్సిల్ పార్టి నీలం సంజీవరెడ్డి పాతబైలురోడ్డులో ఒక సంతాపసభ జరిపారు శ్రీపి-ఎస్-మహాదేవసింగ్ తన సంతాపాన్ని తెలుపుతూ నేపాల్-ఇండియాలమధ్య సత్సంబంధాలను సాగించడములో తోడ్పడగల వ్యక్తిగా డా॥ ప్రసాద్‌ను పేర్కొన్నారు- అంతకు పూర్వము శ్రీ కె-వెంకటేశం ఆధ్వర్యాన మౌనముగా ఊరేగింపు జరిగింది.

పీపుల్స్‌డ్రామా వర్తకులంతా దుకాణాలు మూసివేసి శ్రీ సోమా వెంకటేశ్వరరావు, అధ్యక్షతన సమావేశమై సంతాపతీర్మానం కావించారు.

రెడ్ క్రాస్ సొసైటీవారు 2, 3 తేదీల్లో రక్షణ నిధికై యే ర్పాటు చేస్తున్న ఫేటేమ్ వాయిదా వేశారు. సోమాజిగూడా ప్రిబేసిక్ ట్రయినింగ్ స్కూలువారు రక్షణనిధికై మార్చి 3న రవీంద్ర భారతిలో యేర్పాటుచేస్తున్న సాంస్కృతిక కార్యక్రమం కూడా వ్యవిల్ 3 కు వాయిదా వేయబడింది.

మున్సిపల్ కాంగ్రెసుపార్టిడిప్యూటీ లీడర్ శ్రీ ఎస్. ఎం. జిలానీ ఒక సంతాప ప్రకటన చేశారు.

పంచీవర్ష ప్రణాళికాక్షేత్రప్రచార విభాగంవారు 3వ తేదీన ఏర్పాటు చేసిన కవిసమ్మేళనాన్ని మార్చి 10కి వాయిదా వేశారు.

రాజేంద్రబాబు మృత్యువార్త అతని పాతంపలె వచ్చిందని మేయర్ శ్రీమతి రాణీ కుముదినీదేవి సంతాపం వెల్లడించారు. జాకర్‌ఖాన్ ఎం. ఎస్. లక్ష్మణరావులు కూడా సంతాప ప్రకటనలు చేశారు. మాజీమంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ విచారం వ్యక్తి పరచారు.

రాష్ట్రగృహవసతి మున్సిపల్ వ్యవహారాలమంత్రి శ్రీ అలిపాటి వెంకటరామయ్య డా॥ ప్రసాద్ మృతికి తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తంచేశారు.

మనదేశచరిత్రలో మరో గొప్ప పురుషుడు అస్తమించాడని స్వాతంత్ర్య సమరాగ్నిలో కాకలుతీరిన యోధానుయోధులందరూ క్రమక్రమంగా దాటిపోతున్నారని జాతీయ్యమానముగా ప్రకాశిస్తున్నవక్షత్రాలు ఒక్కటొక్కటి భారతాకాశము నుండి రాలిపోతున్నాయని విరుతమ సంతాపప్రకటనలో తెలిపారు.

స్వాతంత్ర్య సంపాదనలో, డా॥ ప్రసాద్ అత్యంతక్రియాశీలమైన పాత్రను వహించారనిజాతీయ అంతరంగిక మిత్రులు [illegible] రాష్ట్రాంతరగరచనా సంఘానికి అధ్యక్షులుగా ఉండి, అపూర్వమైన కృషిసేశారని, రిపబ్లిక్ గా మనదేశం రూపొందిన తరువాత, మొన్న మొన్నటివరకూ ఉన్నతోన్నత పదవిలోఉండి, దేశదేశాలలోనూ, అపదవికి ఒకమూతన గౌరవాన్ని సంతరించారని సూచించారు వీరు.

ఆంధ్రప్రదేశ్ సర్వోదయ మండలి కార్యాలయాలు నేడు మూసివేయబడ్డాయి. కార్యదర్శి శ్రీ సి. వి. చారి సంతాప ప్రకటన చేశారు. 3 వ తేదీ సాయంత్రం 6 గంటలకు గాంధీభవన్‌లో సర్వోదయమండలిబారు సంతాప సభ ఏర్పాటు చేశారు

ప్రాగటూల్స్ కార్పొరేషన్ మూసివేయబడింది. నగరంలోని కాలేజీలు, వివిధ సంస్థల సిబ్బంది సమావేశాలు జరిపి సంతాప తీర్మానాలు చేశారు.

తెలుగువాంధ్రభాషా నిలయం, తదితర గ్రంథాలయాలనేకం నేడు సంతాప సూచకంగా మూసివేయబడ్డాయి.

నగరంలోనేకాక ఆంధ్రప్రదేశ్ ప్రధాన నగరాలు అనేకం నుండి కూడా రాజేన్‌బాబు మృతిపట్ల సంతాప సూచకంగా హర్తాళ్ జరిగినట్లువార్తలుచేరాయి. వరంగలు, రాజమండ్రి, విజయవాడ, గుంటూరు, కర్నూలు, తెనాలి, నెల్లూరు, ఏలూరు, విశాఖపట్నం, మున్నగు పలుతావుల్లో, హర్తాళ్ నిర్వహించబడింది- సంతాప సభలు జరిగాయి-

అన్నిరాష్ట్రాల్లోనూ సమావేశమౌతున్న శాసనసభలు నేడు మాజీ రాష్ట్రపతికి సంతాపం వ్యక్తపరుస్తూ వాయిదాపడ్డాయి-

### రాజేన్‌బాబు: మహాత్ముడు

హైదరాబాదు, మార్చి 1

మహాత్మా గాంధి, డా॥ రాజేంద్రప్రసాద్‌లు ఒకరి కొకరు పరిచయములేకుండా ప్రథమ దఫా కలకత్తాలో కాంగ్రెసుసమావేశంలో ఒకే వేదిక మీద కతిశారు. కాని ఒకరి నొకరు పలుకరించుకోనుకూడా లేదు మహాత్ముడుకూడా దక్షిణాఫ్రికానుండి వచ్చి కాంగ్రెసుకు హాజరుకావడం అదేతొలిసారి. తర్వాత డా॥ ప్రసాద్ సేవలను విని మహాత్ము డాయనను కలవాలని పాట్నాలో ఆయనఇంటికి వెళ్లారు- కాని కాపలావాళ్లు లోనికి పోనియలేదు. డా॥ ప్రసాద్ నుండి అనుజ్ఞ వచ్చేవరకూ మహాత్ముడ్ని సేవకులబలవంతే నిలిచిపోయారు, ఇరువురు కలుసుకున్న మూహూర్తబలంతో దేశ స్వాతంత్ర్య వాయకులై పరస్పర సాన్నిహిత్యం సాధించుకున్నారు.

నేడి ఉపాధ్యాయాన్ని ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ప్రస్తావించారు.

### గోవాలోని అన్ని కార్యాలయాల మూసివేత

పణజీమ్, మార్చి 1

డాక్టర్ రాజేంద్రప్రసాద్ మృతికి సంతాప సూచకంగా గోవా, దామన్ డయ్యూలలోనిఅన్ని ప్రభుత్వకార్యాలయాలు నేడు మూసివేయబడినవి. వివిధ పరిశ్రమలలో పనిచేసే కార్మికులకు నేడు వేతనపు సెలవు దినముగా ప్రకటింపబడింది.

గోవా, దామన్ డయ్యూలలో వారము రోజులు ప్రభుత్వంచే సంతాపం పాటింపబడుతుంది.

## డా॥ ప్రసాద్‌కు శాసన సభ శ్రద్ధాంజలి

### మాజీరాష్ట్రపతి సేవలకు ముఖ్యమంత్రి ప్రభృతుల జోహార్లు

హైదరాబాద్, మార్చి 1

భారత తొలి అధ్యక్షులు డా॥ ప్రసాద్ మృతికి సంతాప సూచకంగా ఆంధ్రప్రదేశ్ శాసన సభ నేటి సమావేశం ఎట్టి సభా కార్యక్రమాన్ని చేపట్టకుండానే వాయిదాపడింది.

సభ్యులంతా నిశ్శబ్దంగా లేచి నిలబడగా ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ప్రతిపాదించిన సంతాప తీర్మానము ఆమోదింపబడింది. డాక్టర్ ప్రసాద్ కుటుంబ సభ్యులకు పొనుఖూతి సంతాపం అందజేయుటకు నిర్ణయించబడింది.

డా॥ ప్రసాద్‌కు శ్రద్ధాంజలిని ఘటిస్తూ శాసనసభ స్పీకర్, ముఖ్యమంత్రి ఇతరులు ప్రసంగించారు. డా॥ ప్రసాద్ ఋషి అనీ, తపస్వి అనీ, పురుషోత్తముడనీ వర్ణించారు.

మహాత్మా గాంధి మృతి తర్వాత మనజాతికి తీవ్రపరిశావకరమైనది డా॥ ప్రసాద్ కన్ను మూయడమేనని స్పీకర్ బి-వి- మహ్మారెడ్డి అన్నారు

ముఖ్యమంత్రి శ్రీ సంజీవ రెడ్డి డా॥ రాజేంద్రప్రసాదు దేశానికిచేసిన సేవల కొనియాడారు. దేశ స్వాతంత్ర్యానికి ప్రజల సంక్షేమానికి వారిజీవితాన్ని ధారపోశారని, కాంగ్రెసు సరిస్థతోను, దేశ చరిత్రతోను వారిజీవితము పెనవేసుకోపోయిందనీ, గాంధీజీ సన్నిహిత అనుచరులలో వారొకరనీ అన్నారు.

ఇంకా ప్రతిపక్ష నాయకురాలు శ్రీమతి ఎ. కమలా దేవి. స్వతంత్ర పార్టీ నాయకుడు గౌతు లచ్చన్న, యు నైటెడ్ డెమోక్రాటిక్ పార్టి నాయకుడు కె-వి- నారాయణ రెడ్డి, నేషనల్ డెమోక్రాటిక్ పార్టి నాయకుడు తెన్నేటి విశ్వనాథం వామిలాల గోపాలకృష్ణయ్య (ఇం)- తదితరులు డా॥ ప్రసాదు సేవల గూర్చి మాట్లాడారు.

## చైనాతో ఒప్పందంవల్ల ఎవరూ ఆందోళన చెందనక్కరలేదట

### రాజాజీగాని, జయప్రకాశ్‌గాని భారత నాయకులైతే పరిస్థితులిలా ఉండేవికావని అయూబ్

కరాచీ, మార్చి 1

పాకిస్థాన్ శాంతియుత సహజీవన విధానానికి చైనాతో రేవు కుదుర్చుకుంటున్న సరిహద్దు ఒప్పందం నిదర్శనమనీ యిందు కెవరూ ఆందోళన చెందనవసరం లేదనీ ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ నేడన్నాడు.

మాజీ సింధురాష్ట్రంలోని జాకోబాబాద్ వద్ద గుడ్డూబరాజ్ ప్రారంభోత్సవానంతరం నేడు అయూబ్‌ఖాన్ విలేఖరులతో మాట్లాడుతూ ఇండియాతో కూడా సరిహద్దు ఒప్పందానికి రావాలనే పాకిస్థాన్ కోరుతున్నదన్నాడు.

కలకత్తాలో జరుగనున్న కాశ్మీర్ చర్చలను ప్రస్తావించి అయూబ్‌ఖాన్ సదుద్దేశాలతోనే పాకిస్థాన్ యీచర్చలకు పూనుకున్నదని అయితే భారత వాయకుల హృదయాలు మాత్రము మారినట్లు లేదనీ అన్నాడు.

కాశ్మీర్ సమస్య పరిష్కరించదగిన దేశానికి భారత ప్రధాని శ్రీ నెహ్రూకు వ్రతిష్ఠ అడ్డంతగిలి సమస్య అపరిష్కృత మౌతున్నదంటూ అయూబ్‌ఖాన్ భారత దేశానికి పి. రాజగోపాలాచారి గాని, శ్రీ జయప్రకాశ్ నారాయణగాని వాయకత్వం వహించి ఉంటే పరిస్థితు లిలా ఉండేవి కావన్నాడు.

భారతప్రభుత్వం దేశరక్షణ పేరుతో కిందటేడుకన్న మూడురెట్లు రక్షణ వ్యయం పెంచిందని పాకిస్థాన్‌లాగా శాంతియుత సహజీవన లక్ష్యమే ఇండియాకు ఉంటే యీ వ్యయం అనవసరమనికూడా అయూబ్‌ఖాన్ అన్నాడు.

### దక్షిణ కొరియాలోని మాజీ రాజకీయవాదులు

నిర్బంధాల తొలగింపు

సియోలు, మార్చి 2

దక్షిణకొరియా కాంక్రీట్ అధ్యక్షుడు జనరలు జంగ్ హిపార్క్ పూర్వరాజకీయవాదు లందరిపై గల నిర్బంధాలను ఎత్తివేశారు, కానిపూర అధ్యక్షుడు సింగ్మన్ రీ మరియు మాజీ ప్రధాని చాంగ్ మ్యాన్ పై గల నిర్బంధాలను ఎత్తివేయలేదు. జనరలుపార్క్ మొత్తము 2823 రాజకీయవాదుల కేసుల పరిశీలించినారని పై గల నిర్బంధాల తొలగించివేశారు.

## పాకిస్థాన్ దురుద్దేశానికి ఇదేనిదర్శనం

### చైనాతో ఇండియా విభేదాల వల్ల లాభపడజూస్తూ సరిహద్దు ఒప్పందం చేసుకుంటున్నదని శ్రీ నెహ్రూ

హనుమాన్‌గఢ్, మార్చి 1

చైనాతో ఇండియాకు ఏర్పడిన విభేదాలు ఆధారపరచుకొని పాకిస్థాన్ తాను లాభపడజూస్తున్నదనీ ఇప్పుడు చైనాతో పాకిస్థాన్ సరిహద్దు ఒప్పందం చేసుకోడందాని దురుద్దేశానికి నిదర్శనమనీ ప్రధాని శ్రీ నెహ్రూ యిక్కడొక బహిరంగసభలో నేడు ప్రకటించారు.

పాకిస్థాన్‌తో ఇండియాస్నేహితులుగా మనదలిచినందుననే కాశ్మీర్ సంప్రదింపులకు పూనుకోవలసి వచ్చిందని శ్రీ నెహ్రూ అన్నారు.

శ్రీ నెహ్రూ నేడు ఇక్కడికి వచ్చి గంగానగర్ లోకూడా ప్రసంగించారు. రాజస్థాన్‌లో వరద ప్రాంతాలను, నిర్మాణంలోఉన్న రాజస్థాన్ కాలువను కూడా దర్శించారు. గంగానగర్ బహిరంగ సభలో డా॥ ప్రసాద్‌కు శ్రద్ధాంజలి సమర్పించారు.

గంగానగర్ జిల్లా ప్రజలు నెహ్రూ యెత్తు బంగారాన్ని రక్షణ నిధికి సమర్పించారు. దానితోపాటు మరో 22 కిలోల బంగారాన్ని కూడా ముఖ్యమంత్రి సుఖాడియా నేటి బహిరంగ సభలో సభానికి అందజేశారు. ఇప్పటి వరకూ గంగానగర్ జిల్లా నుండి 2 లక్షల 80వేల గ్రాముల బంగారాన్నిధికి లభించింది. ఎక్కువమంది రైతులేయీ బంగారం ఇచ్చారని ముఖ్యమంత్రి తెలిపారు-

నిన్న వెల్లడింపబడిన కేంద్ర బడ్జెట్‌లోని అదనపు పన్నులను ప్రస్తావిస్తూ ప్రధాని శ్రీ నెహ్రూ శత్రువినాశనానికి ఉద్దేశిస్తున్నమనకృషి దృష్ట్యా అదనపు పన్నుల భారాన్ని సంతోషముగా భరించాల్సిందనిప్రజలకువిజ్ఞప్తి చేశారు. నిజంగా ఈసారి పన్నులుభారమైనవే. కానిదేశ స్వాతంత్ర్య సమగ్రతలకై వాటిని భరించాలిఅని ఆయన అన్నారు-

మనది శాంతిప్రియదేశం. మనము మరోదేశాన్ని మనగుప్పిట్లో ఉంచుకోవాలని ప్రయత్నించము అలాగే మనము మరో దేశం గుప్పిట్లో ఉండలేము అని శ్రీ నెహ్రూ ప్రకటించగా హర్షధ్వనులు చెలరేగాయి.

కొలంబో ప్రతిపాదనల్ని చైనా ఆమోదించగలదను నమ్మకము తనకు లేదనీ దేశరక్షణ కృషిని నిర్విరామముగా సాగించాల్సిందేననీ శ్రీ నెహ్రూ అన్నారు. యుద్ధ విరమణవల్ల శత్రుచర్యలు ముగిశాయనుకోనే వీలులేదు. మళ్ళీ చైనావారు మనదేశము మీదికి వచ్చినా రావచ్చునని శ్రీ నెహ్రూ హెచ్చరించారు.

నేపాలో చైనాసేనలు ఉపసంహరింపబడినప్పటికి ఇంకా భారత భూభాగంచాలా ప్రాంతంలో వారు విడిసి ఉన్నారని శ్రీ నెహ్రూ అన్నారు. (చైనా సేనలు సెప్టెంబరు 8 నాటి స్థానాలకన్న చాల కొనుకకు ఉపసంహరించబడడం పూర్తి అయినట్లు నేడు పెకింగ్‌నుండి నవచైనా వార్తా సంస్థ ప్రకటించింది. ఆనిష్టస్థాన్ కూడా చైనాతో సరిహద్దు ఒప్పందాన్ని కుదుర్చుతోందనికి సంప్రదింపులకు సిద్ధమవుతున్నట్లు కూడా నవచైనా వార్తా సంస్థ తెలిపింది.)

## రెండు లక్షలమంది సమక్షాన గంగాతీరంలో రాజేన్‌బాబు కాయానికి అంత్యక్రియలు

పాట్నా, మార్చి 1

యావద్దేశమూ నేడు తొలి రాష్ట్రపతి, ధన్యజీవి, త్యాగమయుడు, నైతిక నేత డా॥ రాజేంద్రప్రసాద్ అస్తమయానికి శోకాకులమైంది. గాంధీ యుగానికి ప్రతీకగా ఆయన సేవలను ఉగ్గడిస్తూ భారత ప్రభుత్వం ఒక సంతాప తీర్మానాన్ని నల్ల బార్డరుతో అసాధారణ గెజెటులో ప్రకటించింది.

నేటి సాయింత్రం రెండు లక్షల మంది సశక్తికంగా బాష్పాంజలులర్పిస్తుండగా పశ్చిమ పాట్నాలో గంగానదీ తీరాన వనఘట్టంలో డా॥ ప్రసాద్ భౌతిక కాయానికి వేదోక్త విధులతో దహన క్రియలు జరిగాయి.

ఘృతప్లుతమైన మరిచి గందపు కట్టెలు, కుశలతో ఏర్పాటు చేయబడిన చితిని డా॥ ప్రసాద్ ప్రథమ కుమారుడు శ్రీ మృత్యుంజయప్రసాద్ అగ్ని సంస్కారం జరిపారు-

అంతకుపూర్వం పాట్నా వీధుల్లో 8 మైళ్ళ దూరం ఊరేగింపు సాగింది. డా॥ ప్రసాద్ కళేబరాన్ని సాయుధ సేనలవారు మోశారు. ఈ ఊరేగింపు వెంట రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్, హోం మంత్రి శ్రీ లాల్‌బహద్దర్ శాస్త్రి కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ జగజీవనరాం, ఆరోగ్య మంత్రి డి శ్రీమతి సుశీలానయ్యర్, జయప్రకాశనారాయణ, బిహార్ ముఖ్యమంత్రి బి. ఎన్. సిన్హా, బిహార్ గవర్నర్ శ్రీ అనంతశయనమయ్యంగార్, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి శ్రీ పి. సి. సేన్, మహాత్మా గాంధీ కార్యదర్శి ప్యారేలాల్, జనరల్ కరియప్ప, డా॥ రామమనోహర్ లోహియా, ప. బెంగాల్ పి. సి. సి. అధ్యక్షుడు అతుల్యఘోష్‌లు నడిచారు.

చితిపై ప్రధాని తరపున, సాయుధ సేనావిభాగాల తరపున, ఒరిస్సా, మధ్యప్రదేశ్, రాజస్థాన్ గవర్నర్ల తరపున, కాంగ్రెస్ అధ్యక్షుని తరపున పుష్పగుచ్ఛాలు ఉంచబడ్డాయి

బిహార్ కేబినెట్ వారు గౌరవసూచకంగా శతఘ్నులు పేల్చుతుండగా వనఘట్టంలో హాజరయిన శ్రీ పురుషులు కాస్సా జలులర్పిస్తుండగా శ్రీ మృత్యుంజయ ప్రసాద్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ కాయానికి అగ్నిసంస్కారం చేశారు. చితిపై రాష్ట్రపతి పతాకములు రుద్రాక్షలు అనీ దామాలు, చందన కాష్ఠాలమధ్య ఉంచారు పాయంత్రం 4 గంటలకు ఈ అంత్యక్రియలు పూర్తి అయినాయి

డా॥ రాజేంద్ర ప్రసాద్ మృతికి దురపిల్లుతూ అమెరికా అధ్యక్షుడు కెనెడీ, మలయా ప్రధాని టంకుఅబ్దుల్ రహమాన్‌లు సంతాపం ప్రకటించారు.

ప్రస్తుతం లండాంబాయిలో ఉన్న ఇరాక్ రాజ్యాల తీర్ప ప్రతినిధి డా॥ జ్లోవిస్ మక్సూద్ తన సంతాపాన్ని తంతివార్తా ద్వారా రాష్ట్రపతికి అందజేశారు. భారత పర్వత మండలి అధ్యక్షుడు శ్రీధీరజ్‌లాల్ మగన్‌లాల్, స్వతంత్ర పార్టి ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం.ఆర్ మాసానీ [illegible] వారి సంతాపాన్ని టెలిగ్రాంద్వారా తెలియజే[illegible]

ఢిల్లీలో ఎ. ఐ. సి. సి. కార్యాలయంలోసిబ్బంది కాంగ్రెసుఅధ్యక్షుడు శ్రీ సంజీవయ్య అధ్యక్షతన సమావేశమై సంతాప తీర్మానం కావించింది. భారత సేవక సమాజకార్యకర్తలు, భారత్ స్కౌట్లు గైడ్ల జాతీయ హెడ్‌క్వార్టర్సుసిబ్బంది కూడా సంతాపం ప్రకటించారు- ఇండియా లీగ్ ఆఫ్ అమెరికా మాజీఅధ్యక్షుడు శ్రీ కె. కె. సింగ్, మహామండలేశ్వర్ స్వామి సుహేశానందగిరిజీలు సంతాప ప్రకటనలు చేశారు. మాస్టర్ తారాసింగ్, శిరోమణిఅకాలీదళఅధ్యక్షుడు సంత్ ఫతేసింగ్‌లు డాక్టర్ ప్రసాద్ హిందూ-సిక్కు సమైక్యతకు కావించిన కృషిని ఉగ్గడించారు.

బొంబాయిలో జరిగిన ఒక బహిరంగసభలో కేంద్ర మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్, మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కన్నంగార్ పి-ఎస్-పి-నాయకుడు శ్రీ అశోక మెహతాలు తమ శ్రద్ధాంజలి సమర్పించారు- శ్రీ కన్నంగార్ యీ రాత్రి బొంబాయి రేడియో కేంద్రంనుండి ప్రసంగిస్తూ రాజేన్‌బాబుకు శ్రద్ధాంజలి ఘటించారు.

### రాష్ట్రపతి శ్రద్ధాంజలి

రాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్ నేడు పాట్నా రేడియో కేంద్రానికి ఒక సందేశంఇస్తూ దేశానికి సేవా త్యాగమయమైన ఆత్మార్పణ లక్ష్యంతో జీవితాన్ని అంకితంచేసిన డా॥ ప్రసాద్ ధన్యజీవి అన్నారు. రాజకీయ స్వాతంత్ర్యం, ఆర్థిక భద్రత, సామాజిక న్యాయాలకై ఉద్యమించిన మహాత్మునికి అనుంగు అంతేవాసిగా డా॥ ప్రసాద్ దేశసేవ చేశారు- ఈ లక్ష్యాలను మరిచితే మన ఉద్యమానికి మనం ద్రోహం చేసినట్లేనని రాష్ట్రపతి అన్నారు.

హోం మంత్రి శ్రీ లాల్‌బహద్దర్ శాస్త్రికూడా సందేశమిస్తూ విశ్వజనీనముగా ప్రేమింపబడినభారత స్వాతంత్ర్యోద్యమ మూల స్తంభం అనదగిన వ్యక్తి డా॥ ప్రసాద్ అన్నారు.

### పత్రికా సమావేశం

ఉపాధ్యక్షుని పర్యటన

ఆఫ్గన్ రాజు మామ పర్యటనకు నేడేరాక

న్యూఢిల్లీ, మార్చి 1

సైప్రస్ ఉపాధ్యక్షుడు డా॥ కుచక్ మార్చి 7న 9 దినాల పర్యటనకై భారతరాజధానికి రానున్నాడు. ఆయనవెంట భార్య, సైప్రస్ రక్షణ మంత్రి ఉస్మాన్ ఓరెక్‌లుకూడా రానున్నారు.

ఆఫ్గనిస్థాన్ రాజుమామ మార్షల్ సర్దార్ షా వలిఖాన్ రేపు రాజధానికి వస్తున్నాడు. ఆయన ప్రభుత్వాతిథిగా 19 దినాలు భారతదేశంలో పర్యటిస్తాడు. సర్దార్ షావలిఖాన్ 1886లో కెబాల్‌గాన్‌లో జన్మించాడు.

## అందరి గౌరవాన్ని చూరగొన్న నాయకుడు

### డాక్టర్ ప్రసాద్ మృతికి హోం మంత్రి శ్రీ శాస్త్రి సానుతాపం

పాట్నా, మార్చి 1

ప్రసంచములోని గొప్ప మహామాన్యత వ్యక్తి మనలను విడిపోయారని డాక్టర్ రాజేంద్రప్రసాద్ మృతిపై కేంద్ర హోంమంత్రి లాల్ బహద్దూర్ శాస్త్రి తమ సంతాపాన్ని తెలిపారు.

రాజేంద్రప్రసాద్‌వల్ల అందరినీ స్వాసాన్ని గౌరవాన్ని సంపాదించుకున్న వ్యక్తులు బహుఅరని గాంధీజీ అ కాలంలో రాజేంద్రప్రసాద్ వంటి వారలు మనదేశానికి మరికొందరుఅవసరమని రాజేంద్రప్రసాద్‌లో ఎన్నో గొప్పగుణాలున్నాయని శ్రీ శాస్త్రి తమ సంతాప ప్రకటనలో పేర్కొన్నారు.

"భారతదేశ చరిత్రలో రాజేంద్ర ప్రసాద్ పేరు విశేష గౌరవ స్థానాన్ని సంపాదించుకొనగలదు- స్వాతంత్ర్యానికి పూర్వము అనంతరముగూడా మనదేశ నిర్మాణాలలో వారు ప్రముఖులు- సదాభక్త ఆశ్రమములో తమ రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన వీరుఅక్కడే అనుపులబాయడము విచిత్రమైన విషయమని" కేంద్ర హోం మంత్రి అన్నారు.

బిహార్ ముఖ్యమంత్రి బినోదానంద్ ఝా ఒక ప్రకటనలో రాజేంద్ర ప్రసాద్ భారతదేశ వాయకుడు మాత్రమేకాదని ఒకయుగానికి ప్రతినిధ్యము వహిస్తున్నారని మాతృదేశ సేవలో నిర్మాణాత్మకంగా ముందు నిలచిన వ్యక్తి అని పేర్కొన్నారు.

### పెకింగ్‌కు పాక్ విదేశాంగ మంత్రి రాక

పెకింగ్, మార్చి 1

పాకిస్థాన్ విదేశాంగ మంత్రి జుల్ ఫికార్ అలిభుట్టో చైనాతో సరిహద్దు ఒప్పందముపై సంతకాలు చేయడానికి ఇక్కడికి వచ్చాడు.

చైనా కమ్యూనిస్టుపార్టి పత్రిక పీపుల్స్ డైలీ భుట్టోను ఆహ్వానిస్తూ సంపాదకీయము వ్రాసింది. చైనా పాకిస్థాన్ స్నేహం బలపడాలని కోరింది.

భూటో గౌరవార్థం ఈరాత్రి చైనా విదేశాంగమంత్రి మార్షల్ చెన్ యీ విందుచేశాడు. ఉభయ దేశాలమధ్య రేపు జరుగనున్న సరిహద్దుఒప్పందం ఉభయదేశాలను స్నేహపూర్వకంగా సన్నిహిత పరుస్తున్నట్లు ఇరువురూ ప్రసంగించారు.

### ప్రధాని నెహ్రూతో సమావేశం

వాగ్ తిరుగుబాటు వాయకుని అభిలాష

న్యూఢిల్లీ, మార్చి 1

వాగ తిరుగుబాటు వాయకుడు ఎ. ఆర్. ఫిజో ఢిల్లీకివచ్చి ప్రధాని నెహ్రూతో గాని లేక వారి ప్రతినిధులతోగాని సంప్రదించదలుస్తున్నాడని రెవరెండ్ మైకెల్ స్కాట్ ద్వారా తెలుస్తున్నది.

ఫిజో ప్రాంత ఉత్తరాన్ని గత వారం తాము ప్రధాని నెహ్రూకు అందిచ్చామని మైకెల్ స్కాట్ పత్రికా ప్రతినిధులకు తెలిపారు. అతడ ఆ లేఖలోని అంశాలు ఏమిటో వెల్లడించలేదు ఫిజో లేఖలోని అంశాల భారత ప్రభుత్వం పరిశీలిస్తున్నదన్నారు. భారత ప్రభుత్వం ఫిజో కూడుకునులండన్‌కు వెళ్ళనిచ్చినందుకు మైకెల్ స్కాట్ ప్రశంసించారు.

రెవరెండ్ స్కాట్ ఒక శాంతి బృందంతోపాటు పెకింగ్ వెళ్ళుకున్నాడు. తాము పెకింగ్‌కు వెళ్ళేప్పుడు వాగా ప్రాంతంలో తిరుగుబాటు వాయకుడు కాయితోమాకలుపగలనని వాగాలాండ్ సమస్యను శాంతియుతంగా పరిష్కరించుటకు కృషిచేస్తానని చెప్పాడు.

## పన్నుల భారం సరిగా పంపిణీకాలేదు: బడ్జెట్ వ్యాఖ్యానాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 28

నిన్న శ్రీమురార్జీ ప్రకటించిన పన్నుల ప్రతిపాదనలు మరింత సమంగా అన్నిరంగాలకూ పంపిణీఅయిఉంటే బాగుండేదని లాబీల్లో వాఖ్యానించబడింది.

దేశరక్షకు అధికవ్యయావశ్యకతను అన్నిపార్టీలవారూ ఆమోదించారు. అయితే ఇరత కఠినమైన పన్నుల ప్రతిపాదనలకన్న సివిల్ ఖర్చుల తగ్గింపుఉద్దేశించ బడాల్సిందని, పైగా సివిల్ ఖర్చు పెరిగిందనీ విమర్శించబడింది.

కమ్యూనిస్టుపార్టీ నాయకుడు శ్రీ ఎ.కె.గోపాలన్ కాంగ్రెస్ ప్రభుత్వం నుండి ఆ పార్టీ వరస్థితిరీత్యా యిటువంటి బడ్జెట్ వస్తుందనుకున్నట్లే అయిందని అవసరే పన్నులభారంతో క్రుంగిపోయే సామాన్యప్రజలపైనే ఇప్పుడు మరింత భారం వేయబడిందని అన్నాడు. కమ్యూనిస్టుపార్టీ డిప్యూటీ నాయకుడు శ్రీ హిరేన్ ముఖర్జీ అందరూ పనుగా త్యాగం చేయాలనే సిద్ధాంతానికి తలక్రిందులు బడ్జెట్ అని విమర్శించారు. పార్లమెంటరీ కాంగ్రెసుపార్టీ డిప్యూటీ నాయకుడు శ్రీ హరేకృష్ణమెహతాబ్ ఈ బడ్జెట్ ఇలా ఉండుంటే రాకున్నదే గాని పొడుపు వ్యాపారం మరింత అదా చూపించిఉంటే మరింతగాఆనామోదం పొందేదన్నారు.

## రాజేంద్రప్రసాద్‌కు పార్లమెంటు శ్రద్ధాంజలి

న్యూఢిల్లీ, మార్చి 1

పార్లమెంటు నేడు డాక్టరు రాజేంద్రప్రసాద్‌కు శ్రద్ధాంజలి సమర్పించింది. ఉభయ సభలోని వివిధ పక్షాల నాయకులు డా॥ ప్రసాద్ జాతికి చేసిన సేవలను ప్రస్తుతించారు.

పక్షులంతా సంతాప సూచకంగా రెండు నిమిషాలు నిలబడి రాజేంద్ర ప్రసాద్ ఆత్మశాంతికై ప్రార్థనల జరి[illegible] స్పీకర్ హనుమంతయ్య [illegible] తంత్ర్య సమరయోధుల్లో [illegible] 1950 వరకు శాంత[illegible] నిర్మాణ పరిషత్ అధ్యక్షుడిగా రాజేంద్రప్రసాద్ సేవచేశారని 1950 నుండి 1962 వరకు భారత అధ్యక్షుడుగా పని చేశారని చెప్పారు.

ఎ-కె- గోపాలన్ ప్రొఫెసర్ ఎన్- జి- రంగా, ఎస్-ఎస్- త్రివేది శ్రీ ఎం. అండోని ఇందులాల్ యాజ్నిక్ డాక్టర్ ఎం-ఎస్-అణే మాట్లాడారు. తాత్కాలిక ఆర్థిక మంత్రి మురార్జీదేశాయి డా॥ ప్రసాద్ మృతికి పూర్తి జాతి దుఃఖిస్తున్నదని అన్నారు.

## ఉపరాష్ట్రపతి జాకీర్‌హుసేన్ సంతాపం

న్యూఢిల్లీ, మార్చి 1

ఉపరాష్ట్రపతి డాక్టరు జాకీర్ హుసేన్ డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ మృతికి తమ సంతాపాన్ని వ్యక్తము చేశారు. వీరి మృతి వార్త విద్యుదాఘాతంవలె చేసిందనివారు ఇంత త్వరలో మనలందరిని విడి వెళ్ళిపోతారని తాము తలచలేదని అన్నారు వీరు, రాజేన్‌బాబు భారత జాతి ప్రతిబింబమని వారి దేశభక్తి మానవతా స్వభావము అనుపమానమైనదని సూచించారు.

## థాయిలాండ్‌పై ఫిన్స్‌సిహానోక్ ఆరోపణ

ఫ్నాంఫెన్, మార్చి 1

థాయిలాండ్ ప్రభుత్వము తమకు వ్యతిరేకముగా కుట్రపన్నుతున్నదని సైనిక విప్లవాన్ని కాంబోడియాలో తీవ్రతీయ దలుస్తున్నదని ప్రిన్సు నోరొడామ్ సిహనోక్ ఆరోపించారు. సిహనోక్ తుదధ్యనే ఇండియా- థైలాండ్ పర్యటనము పూర్తిచేసుకొని వచ్చారు.

## మద్రాసు శాసనసభచే సంతాప తీర్మాన ఆమోదం

మద్రాసు, మార్చి 1

డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ మృతికి మద్రాసు శాసనసభ తీర్మానాన్ని తెలుపుతూ సంతాపాన్ని వ్యక్తము చేశారు. వీరి మృతి వార్త విద్యుదాఘాతంవలె చేసిందనివారు ఇంత త్వరలో మనలందరిని విడి వెళ్ళిపోతారని తాము తలచలేదని అన్నారు వీరు, రాజేన్‌బాబు భారత జాతి ప్రతిబింబమని వారి దేశభక్తి మానవతా స్వభావము అనుపమానమైనదని సూచించారు.

శుభకృత్ సం॥ ఫాల్గుణ శు॥ పంచమి
ఉ 11-38 కృత్తిక ఉ 8-51
రా వ 12-16 మొ॥ 1-49 వరకు
(శాలివాహన శకము: 11-12-1884)
2-3-1968 శని వారము

" ఆతెరువులు రెంటికి
వేఱైతోఁచుటదర్శనంబు
నంద వరేంద్రా భూత
హిత ముప్రద్వత
చర్యాతిశయము
శౌచము మనియత
కృత్యంబుల్."

—భారతము (శాంతి)


# గోలకొండపత్రిక

ఫోన నెం. 35280

2 మార్చి 1968
శని వారము


## అజాత శత్రువు అస్తమయము

—(o)—

డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ నదాఖత్ ఆశ్రమములో మరణించిన వార్త సమస్త భారతజాతిని విషాద సముద్రములోముంచివేసినది. రాజేంద్రబాబు అస్తమయముతో గాంధీగారికి అతి సన్నిహితులై, ఆయన అడుగు జాడలలో జీవితాలను గడిపిన మహనీయులందరు ఇంచుమించుగా వెళ్ళిపోయివారని చెప్పవచ్చు[illegible] నుండి రాజేంద్రబాబు ఆరోగ్యము బాగుండలేదు. ఇటీవలనే ఆయన సతీమణి మరణించి యుండెను. దాని తరువాత రాజేంద్రబాబు ఆరోగ్యము మరింత ఆందోళన కలిగించినది. జరాభారమునకు తోడుగా దీర్ఘవ్యాధి ఆయనను బలిగొన్నది. దేశానికి పెద్దలు అని చెప్పదగినవారిలో ప్రముఖులైయుండిన రాజేంద్రబాబు అస్తమయము వలన కలిగిన లోటు సాధారణముగా తీరునది కాదు.

రాజేంద్రబాబు జీవితము సర్వవిధాల ధన్యమైనది. దేశసేవ గావించవలెనని శైశవములో విద్యార్థి దశయందు ఆయనలో తలయెత్తిన కోర్కెలు తరువాత సంపూర్ణముగా సఫలమైనవి. విద్యార్థిగా ఆయన ప్రథమశ్రేణి నలంకరించుటయే గాక జాతీయ నాయకుడుగా ఆయన అగ్రస్థానము సంపాదించినవాడు. త్యాగభోగితమైన జీవితము ఆయనను చిన్నతనముననే ఆకర్షించినది. విద్యార్థిగా నున్నప్పుడు గోపాలకృష్ణ గోఖలే ఆయనను ఆకర్షించినారు. తరువాత సర్వెంట్సు ఆఫ్ ఇండియా సొసైటీలో సభ్యునిగా చేరవలెననికూడ ఆయన కొకసారి అభిప్రాయము కలిగినది. మహాత్మా గాంధి తనకు గురుప్రాయుడని భావించిన గోపాలకృష్ణ గోఖలేయే రాజేంద్రబాబుకుగూడ ప్రథమ గురువుగా భావించుటగమనించదగిన విశేషము. కలకత్తా విశ్వవిద్యాలయములో ప్రప్రథముడుగా విజయము పొందిన రాజేంద్రబాబు స్వరాష్ట్రములో న్యాయవాద వృత్తిని అవలంబించి స్వల్పకాలములోనే ఆ వృత్తియందు తన ప్రతిభావిశేషముచే ప్రఖ్యాతి గాంచినాడు.

ఇంతలోనే గాంధీగారి పిలుపును అందుకొని సర్వమును త్యాగము చేసి భారత స్వాతంత్ర్య సముపార్జనకు రాజేన్‌బాబు కంకణమును ధరించినారు. అప్పటి నుండి జీవితాంతము వరకు మాతృదేశముకొరకు సర్వస్వమును సమర్పించిన మహనీయుడు రాజేంద్రబాబు.

గాంధీజీ నాయకత్వమున జాతీయకాంగ్రెసు దేశ దాస్య విమోచనము కొరకు నిర్వహించిన అన్ని ఉద్యమాలలో రాజేంద్రబాబు ప్రముఖస్థానమునలంకరించినారు. బీహారు రాష్ట్రములో ఆయన నడిపిన చంపారన్ సత్యాగ్రహము మనదేశచరిత్రలో మహోజ్వలమైన ఘట్టము. స్వాతంత్ర్య ప్రాప్తికిముందు జాతీయకాంగ్రెసుకు ఆయన అనేక పర్యాయాలు అధ్యక్షునిగా పనిచేసినారు. అతి క్లిష్టసమయములో తీవ్ర అభిప్రాయభేదాల మధ్య కాంగ్రెసు రథానికి ఆయన సారథ్యము వహించినారు. 1938వ సంవత్సరమునకాబోలు సుభాష్‌చంద్రబోసురాజీనామా నిచ్చిన తరువాత దేశనాయకులలో తీవ్ర ఉద్రేకాలు తలయెత్తినపుడు కలకత్తాలో జరిగిన కాంగ్రెసు సభలయందు రాజేంద్రబాబు అధ్యక్ష పదవికి యెన్నికయైనారు. ఈ సంఘటన ఆయన విశిష్టతకు ఒక నిదర్శనము. భారత నాయకులలో రాజేంద్రబాబు అజాతశత్రువు. ఈగుణమే ఆయనకు తరువాత ఉన్నతోన్నతమైన పదవుల ననేకము అయాచితముగా తెచ్చిపెట్టినది.

స్వాతంత్ర్య సాధనలో యెంత ప్రముఖపాత్రను రాజేంద్రబాబు నిర్వహించియుండిరో స్వాతంత్ర్య ప్రాప్తి తరువాతగూడ అంతే ప్రముఖపాత్రను నిర్వహించినారు. స్వతంత్ర భారతములో శ్రీ నెహ్రూ నాయకత్వమున యేర్పాటయిన జాతీయ ప్రభుత్వములో ఆయన ఆహారమంత్రిగా పనిచేసియుండిరి. భారత రాజ్యాంగ పరిషత్తు అధ్యక్ష పదవికి యేకగ్రీవముగా ఆయన యెన్నుకొన బడివారు. ఈపదవిలో ఆయన రాజ్యాంగ పరిజ్ఞానము, అభిప్రాయభేదాలమ సమన్వయ పరచగలప్రతిభా సంపద, మేధాశక్తి దేశానికి చక్కగా ఉపకరించినవి. భారత రాజ్యాంగము సిద్ధమై అమలులోనికి వచ్చిన తరువాత భారత రిపబ్లిక్ అధ్యక్షపదవి ఆయనను సహజముగా వరించినది. పన్నెండు సంవత్సరాలు ఆయన యీపదవిలోనుండి ఉత్తమ సాంప్రదాయాలను నెలకొల్పి మన ప్రజాస్వామ్యానికి గట్టి పునాదులను నిర్మించినారు. సత్యము, అహింసలను చిత్తశుద్ధితో విశ్వసించి ఆచరణలో పెట్టిన మహనుభావుడు రాజేంద్రబాబు. భారత ప్రజలకు ప్రాతినిధ్యము వహించుటలో గాంధీమహాత్ముని తరువాత తిరిగి అంతటివాడని చెప్పదగిన త్యాగమూర్తి రాజేంద్రబాబు. అన్నిటికన్న ముఖ్యముగ మెత్తని పులి అని చెప్పదగిన రాజేంద్రబాబు అజాతశత్రువు. త్రికరణ శుద్ధి కలిగిన సచ్ఛీలమునకు పర్యాయపదము రాజేంద్రబాబు. సమస్త భారత జాతితోపాటు మేమును అశ్రుతర్పణమును విడుచుచు ఆయన కుటుంబానికి సానుభూతిని తెలుపుకొనుచున్నాము. భగవంతుడు ఆయన ఆత్మకు శాంతిని ప్రసాదించవలె ననియు మా ప్రార్థన.

ఆంధ్రప్రదేశ్ గవర్నర్ జనరల్ ఎస్.ఎం. శ్రీనగేశ్ ఫిబ్రవరి 24వ తేదీన అనంతగిరి టి-బి- శానిటోరియంను దర్శించారు. శానిటోరియంలోని పిల్లలకు పీరు మిఠాయి పంచిపెట్టారు. చేవెళ్ళ పంచాయతీ సమితి అధ్యక్షులు జాతీయరక్షణనిధికి రు 5 వేల ఇస్తుండటాన్ని గూడా ఈచిత్రంలో చూడవచ్చును.

## పట్టెకాలువలద్వారా సాగయ్యే భూములకు నీటితీరువ పన్ను

### వుండదని రెవెన్యూమంత్రి హామీ

కరీంనగర్, మార్చి 1

భూమిశిస్తు హెచ్చింపుచట్టంవలన రైతులకు ఏమియినా ఇబ్బందులు యెదురైతే వాటిని తొలగించుటకు అవసరమైన సూచనలు చేయుటకయి రాష్ట్ర ప్రభుత్వము త్వరలో జిల్లాకలెక్టర్లుఇంజనీర్లు ప్రజాప్రతినిధుల సమావేశ మొకటి యేర్పాటుచేస్తుందని యీ సమావేశంలో చట్టం అమలుకు సంబంధించిన అన్నివిషయాలుచర్చించబడతాయని రెవెన్యూమంత్రి శ్రీఎస్. రామచంద్రారెడ్డి యిక్కడ వెల్లడించారు.

గత శుక్రవారంనాడు జిల్లా రైతు ప్రతినిధివర్గము రెవెన్యూ మంత్రిని యిక్కడ కలుసుకొనగా ఆయన వారికి ఇవాలుచెబుతూ యీ ప్రకటన చేశారు.

రైతులకు యిబ్బందులు కలగకూడదని పేలు కల్పించే అన్ని వ్యవసాయ భూమిశిస్తు హెచ్చింపు చట్టము నుంచి తొలగించాలన్న ఉద్దేశం ప్రభుత్వానికి కలదని రాష్ట్రమంత్రి శ్రీఎస్-రామచంద్రారెడ్డిచెప్పారు పట్టెకాలువలద్వారాసాగయ్యేభూములపై నీటి తీరువపన్నును ప్రభుత్వం విధించదని ఆయన తెలిపారు. రక్షణనిధికి భూమి విరాళమిచ్చినందుకు జిల్లా వాసులకు రెవెన్యూమంత్రి అభినందనలు తెలుపుతూ యుద్ధక్షేత్రానికి యితోధికముగా తోడ్పడవలసిందని విజ్ఞప్తి చేశారు.

జిల్లా పౌరరక్షణ కమిటీ తరపున కమిటీఅధ్యక్షులు,కరీంనగర్ కలెక్టర్ శ్రీ జి. హెచ్. అన్వారీ రెవెన్యూ మంత్రికి రూ. 1,19,000లు మొత్తమును రక్షణనిధి విరాళంగా సమర్పించారు-జిల్లాలో యింతవరకు రూ. 18 లక్షలు వసూలయినదన్నారాయన-

## రాజేంద్రప్రసాద్ మృతికి సంతాపం

### హైదరాబాదు కేంద్ర చేనేత సహకార సంఘంచే

హైదరాబాద్, మార్చి 1

మాజీ రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాద్ మృతిపట్ల హైదరాబాదు కేంద్ర చేనేత సహకార సంఘ కార్యకర్తలు తమ తీవ్ర సంతాపమును తెలుపుచూ కేంద్ర సంఘ కార్యాలయములో సంఘ అధ్యక్షులు శ్రీనివాసులు రావుగారి అధ్యక్షతలో సంతాప సమావేశము జరిపారు. కేంద్రసంఘ మార్కెటింగ్ ఆఫీసరు శ్రీ ఆర్.ఎస్. మహేంద్రకర్ గారు యీసందర్భంగా మాట్లాడుతూ రాజకీయ నాయకులుగా మానవోత్తములుగా రాష్ట్రీగా అగ్రగణ్యుడుగా డాక్టరు రాజేంద్ర ప్రసాద్ దేశానికి చేసిన అపారమైన సేవ ఘన కార్యములు మరియు వారి జీవిత విశేషాలను ప్రతిభాసంపత్తులను గూర్చి వివరించినారు. సభాధ్యక్షులు శ్రీ నివాసులుగారు డాక్టరు రాజేంద్ర ప్రసాద్‌గారి అస్తమయం దేశానికి గొప్ప నష్టమేనని వారి ఆదేశాలను పాటించుటద్వారా వారి ఆత్మకు శాంతిని కలిగించాలని ప్రబోధించారు. తరువాత వారి ఆత్మశాంతికై రెండు నిముషములపాటు మౌన ప్రార్థన జరుపబడినది.

## ఆర్యసమాజ్ హోలీ ఉరేగింపు

హైదరాబాద్, మార్చి 1

మార్చి 11వ తేదీన మధ్యాహ్నము కిషన్‌గంజ్ ఆర్యసమాజం నుండి ప్రతి సంవత్సరానికివలె హోలీ ఉరేగింపు జరుగుతుంది. ఈ సంవత్సరము హోలీఉరేగింపునకు తుల్జారామ్ శాస్త్రి నాయకత్వం వహిస్తారు.

## ఆదిలాబాదు జిల్లాలో రక్షణనిధి వసూళ్లు

ఆదిలాబాదు, ఫిబ్రవరి 28

ఆదిలాబాదుజిల్లాలో జాతీయరక్షణ సర్టిఫికెట్లలో రూ- 1180600 పెట్టుబడి పెట్టబడింది-రక్షణనిధికయి రూ- 706600 వసూలు చేయబడినవి.

## పంజాబ్ ముఖ్యమంత్రి కైరాన్ అభిప్రాయం

చండీఘర్, మార్చి 1

డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ మరణ వార్త తమను అధిక విచారాన్నికల్గించిందని పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ ప్రకాశ్ సింగ్ కైరాన్ తెలిపారు. గాంధీ తత్వానికి వారు చిహ్నమని అన్ని కాలాలలోను గొప్ప పురుషుడని అన్నారు. రాజేంద్ర ప్రసాద్‌ను జాతి ప్రేమించింది. వారు పూర్తి జాతికి ప్రియతమ నాయకుడు అని చెప్పారు.

## ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మూసివేత

### డా॥ ప్రసాద్ మృతికి సంతాప సూచకంగా

హైదరాబాద్, మార్చి 1

గతరాత్రి కాలధర్మంచెందిన మాజీ రాష్ట్రపతి డా॥ రాజేంద్ర ప్రసాద్ గౌరవార్థం నేడు ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మూసివేయబడింది. ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. చంద్రారెడ్డి సంతాప సందేశాన్నిస్తూ పూర్తి జాతిని విచారంలో ముంచివేసి గొప్ప ఆత్మ వెళ్ళిపోయిందన్నారు.రాజకీయవాదులలో రాజేంద్ర ప్రసాద్ ఋషితుల్యుడు అని వీరిమృతి భారతదేశానికేగాక శాంతిని కాంక్షించే అన్ని దేశాలకు తీరనిష్టమని అన్నారు.

## గుల్బాతి నివేదికను ప్రచురించాలి

హైదరాబాద్, మార్చి 1

గుల్బాతి కమిషన్ రిపోర్టును వెంటనే ప్రచురించాలని కోరుతూ ప్రధాని నెహ్రూకు కేంద్ర ఇరిగేషన్ విద్యుత్శక్తి మంత్రి హఫీజ్‌మహ్మద్ ఇబ్రాహీంకు ఇండిపెండెంట్ ఎం-ఎల్-ఎ- వావిలాల గోపాలకృష్ణయ్య తెలిగ్రాం పంపారు.

## మద్రాసుకు రూ. 2.74 కోట్ల లోటు బడ్జెట్

మద్రాస్, మార్చి 1

మద్రాసు ప్రభుత్వపు 1968-64 బడ్జెట్‌ను నేడుమద్రాసు శాసనసభలో ఆర్థికమంత్రి శక్తివత్సలం ప్రతిపాదించాడు. ఈబడ్జెటులో ఆదాయము రూ.124.4: కోట్లవ్యయం రూ.127.19 కోట్లు చూపబడింది. ఈ విధముగా మద్రాసు 1968-64 బడ్జెటులో రూ. 2.74కోట్లలోటుకలదు. ఇదే తలోటు పూడ్చుటానికి ఆర్థికమంత్రి శక్తివత్సలము ఎట్టి కొత్తపన్ను ప్రతిపాదనల చేయలేదు.

## ఖైసా పులాయ్‌రోడ్డు

ఆదిలాబాదు, మార్చి 1

ఖైంపులాయ్‌రోడ్డు నిర్మాణాలకయి ఆదిలాబాదు జిల్లా పరిషత్ స్టాండింగ్‌కమిటి రు2500 మంజూరు చేసింది-తెలంగాణా ప్రాంతీయ కమిటి నిధులనుండి మంజూరయిన డబ్బుతో నిర్మించిన రోడ్లఅభివృద్ధి ఈసమావేశములో సమీక్షించబడినది. 1962-68లో ఆదిలాబాదుజిల్లాలో రు1955868 ఖర్చుతో 49రోడ్డుపనులు మంజూరుచేయబడినవి.

## గోదావరినదిలో ఇద్దరిదుర్మరణం

(మా విలేఖరి)

నిజామాబాద్, మార్చి 1

గతనెల 23వ తేదీ మహాశివరాత్రి దినమున ఆర్మూరు జాలూజాలో ఉన్నకుప్తాపురం గ్రామస్థులు గోదావరినదిలో స్నానము చేయబోయిన నిజామాబాద్ గాంధిగంజ్ నివాసులకు సంబంధించిన ఇద్దరు యువకులు నీటిగుండములో మునిగిపోయినారు. రెండవరోజు వీరి శవాలు దొరికినట్లు తెలుస్తున్నది.

## రక్షణనిధికి రు.190వేల విరాళం

### కరీంనగర్ జిల్లా కలెక్టర్ చే సమర్పణ

కరీంనగర్, మార్చి 1

అదనపుభూమిశిస్తువల్ల రైతులకు ఏమైనా ఇబ్బందులు ఏర్పడినచో ప్రభుత్వమువానినిపరిష్కరించగలదని ఇక్కడికి మూడుమైళ్ళ దూరంలోగల చింతకుంటలో ప్రాథమిక పాఠశాల భవనానికి ప్రారంభోత్సవముచేస్తూ రెవెన్యూమంత్రి శ్రీ ఎస్.రామచంద్రారెడ్డి తెలిపారు ఈ కార్యక్రమానికి రాష్ట్ర న్యాయసమాచార శాఖామంత్రి శ్రీ పి-వి- నరసింహారావు అధ్యక్షతవహించారు.

ఈ సందర్భముగా జిల్లా కలెక్టర్ జి-హెచ్-అన్వారీ జాతీయరక్షణనిధికి రు-190వేల సమర్పించారు. ఈజిల్లాకు రక్షణనిధి విరాళాలకై రు. 11.25 లక్షల ప్రోగుచేయాలని నిర్ణయింపబడగా రు. 18 లక్షలమేరకు వసూలు చేయబడినవని కలెక్టర్ చెప్పారు-ఇంకా రక్షణనిధికైవిరాళాలువసూలు చేయబడుతున్నవి.

న్యాయసమాచారశాఖ మంత్రి శ్రీ పి- వి- నరసింహారావు మాట్లాడుతూ రైతాదురాక్రమణ ప్రమాదం ఇంకా ఉండనేఉన్నదని ప్రజలు ఎట్టి పరిస్థితులలైనా ఎదుర్కొనేందుకు అప్రమత్తంగా ఉండాలనిచెప్పారు-ఇప్పుడు మనమంతా ఇతరదేశాలపనాన్ని కొరకు వ్యయముగానేస్వాతంత్ర్య రక్షణకు పోరుముక్తమవ్వాలన్నారు.

## శాసన మండలికి

### శ్రీ ఎన్.వి. జగన్నాథం ఎన్నిక

హైదరాబాద్, మార్చి 1

శాసనసభ నియోజక వర్గము నుండి శాసన మండలికి ఎన్-వి- జగన్నాథం (కాంగ్రెస్) పోటీలేకుండా ఎన్నికయినారు- మాజీ మంత్రి శ్రీ పల్లంరాజు మృతివల్ల ఈ స్థానము ఖాళీ అయింది.

## పాఠశాలబాలుర మధ్యాహ్న భోజన కార్యక్రమం

### వచ్చే విద్యా సంవత్సరం నుండి పూర్తిరాష్ట్రానికి వర్తింపు

హైదరాబాద్, మార్చి 1

వచ్చే విద్యా సంవత్సరంలో ఆంధ్రప్రదేశ్‌లో 952 వేల బాలలకు ప్రతిరోజు మధ్యాహ్నభోజనానికి సరిపోను పిండిని ఇతరఆహారపదార్థాలను కేర్ సంస్థ సరఫరా చేయగలదు.

భారతదేశంలోని కేర్ సంస్థ డైరెక్టర్ డాక్టర్ ఆలెక్స్ క్లిన్ నిన్న ఈ అంశాన్ని పత్రికాప్రతినిధులకు తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పాఠశాల బాలురకు మధ్యాహ్న భోజనపథకాన్ని విస్తరించనున్నది. 952 వేల పిల్లలకు ఈ కార్యక్రమాన్ని వర్తింపచేసినవారికై 119లక్షలపౌండ్ల పాలపొడి 8 కోట్ల పౌండ్ల రవ్వ 76 లక్షల పౌండ్ల మాంసకాహారము కేర్ సంస్థ సరఫరాచేసే ఆహార పదార్థాల విలువ రూ-46కోట్లు ఉండగలదు. ప్రస్తుతము బాలల మధ్యాహ్నభోజన పథకము తెలంగాణా పర్కలు జిల్లాలలో 2 లక్షల బాలబాలికలకే వర్తింపచేయబడింది-ముందు ఇది పూర్తిరాష్ట్రానికి విస్తరింపచేయబడుతుంది- కేర్ సంస్థ పథకము క్రింద ఒకొక్క విద్యార్థికి రోజుకు మూడు ఔన్సుల ఔన్నంవ్వ మూడు క్వార్టర్ ఔన్సుల మాంసకాహారం ఒక ఔన్సు పాలపొడి దొరుకుతుంది- ఈస్కీము అమలుకై అవసరమగు కనీసవ్యయాన్ని భరింపలేని పాఠశాలకు పంచాయత్‌లుఎక్కువడబ్బు ఇచ్చి తోడ్పడాలని డాక్టర్ క్లిన్ తెలిపారు- 1951 నుండి 1960 వరకు కేర్ సంస్థ భారతదేశానికి రు-86కోట్లమేరకు సహాయము చేసింది- ఈ సంస్థ ఆహార కార్యక్రమమేగాక వ్యవసాయం విద్య ఆరోగ్యం గృహనిర్మాణ సమాజాభివృద్ధి రంగాలలో తోడ్పడుతున్నది.

## దొంగసారా భట్టీలపై దాడి

హైదరాబాదు, మార్చి 1

ధూల్‌పేటలోని దొంగ సారాభట్టీలపై సైఫాబాదు పోలీసు దాడిచేసి 52040 లిటర్ల సారా ఊటను ధ్వంసం చేసింది. 50లిటర్లసారాను 25క్యారల్‌లను పట్టుకున్నది. ఈ సందర్భముగా పోలీసులు ఇద్దరిని అరెస్టుచేశారు.

## డాక్టర్ రాజేంద్రప్రసాదు

ఆకస్మిక మరణ వార్తపై భారత ప్రభుత్వ క్షేత్రప్రచారశాఖ హైదరాబాదు శ్రీకృష్ణదేవరాయాంధ్రభాషా నిలయములో 3-3-68న ఏర్పాటుచేసిన కవి సమ్మేళనము 10-3-68 నకు వాయిదావేయబడింది.

# రాజేంద్రప్రసాద్ తుది దర్శనానికి లక్షలాది ప్రజ తహ తహ

పాట్నా, మార్చి 1

నేడు సదాఖత్ ఆశ్రమానికి దాదాపు రెండు లక్షల మంది ప్రజ వెళ్ళి రాజేంద్రప్రసాదును తుది మారు దర్శనము చేసుకున్నారు.

రాజేంద్రప్రసాద్ భౌతికకాయం వారి పడకగది నుండి బయటికితెచ్చి మామిడిచెట్టుక్రింద ఎత్తయిన వేదికపై ఉంచారు- ఆశ్రమవాసులు డాక్టరు ప్రసాద్ ఆప్తులు రామ్‌ధున్ పాడారు-

ఉదయం 9-45ని॥ముపాలకు రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ ముఖ్యమంత్రి పండిత్ వినోదానంద్ ఝా జగజీవన్ రామ్ జయప్రకాశ్ నారాయణలతో సదాఖత్ ఆశ్రమానికి వచ్చారు- రాష్ట్రపతిస్వయంగా రాజేంద్రప్రసాదుపై పుష్పగుచ్ఛాన్ని ఉంచారు-తరువాత రాజేంద్రకమ్యూనిస్టుమంత్రి జగజీవన్ రామ్ జయప్రకాశ్ నారాయణ ఆయన సతీమణి శ్రీమతి ప్రభావతి దేవి కేంద్రహోంమంత్రి లాల్ బహద్దుర్ శాస్త్రి పుష్పగుచ్ఛాల ఉంచారు-బిహార్ ముఖ్యమంత్రి బిశోనంద్ ఝా తమ పక్షాన ప్రధాని నెహ్రూ పక్షాన పుష్పగుచ్ఛాన్ని ఉంచారు- బిహార్ గవర్నర్ సైనికార్యదర్శి కర్నల్ పి-ఎన్- భట్నగర్ ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్ బిహార్ గవర్నర్ ఎ-ఎస్-అయ్యంగార్ పశ్చిమ బెంగాల్ గవర్నర్ పద్మజా నాయుడు పక్షాన పుష్పగుచ్ఛాలు ఉంచారు-భారతరెడ్‌క్రాస్ సంస్థ ప్రధాన కార్యదర్శి ప్రసాద్ భౌతికకాయంపై పుష్పగుచ్ఛాన్నిఉంచారు-

డాక్టర్ ప్రసాద్ అంత్యక్రియలలో పాల్గొనడానికి పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి పి-సి- సేన్ పశ్చిమబెంగాల్ ఆర్థికమంత్రి శంకర్ దాస్ బెనర్జీ ఇరిగేషన్ మంత్రి అజయముఖర్జీ విద్యాశాఖ మంత్రి కె-ఎల్-దాస్‌గుప్త, పశ్చిమ బెంగాల్ పి- సి- సి- అధ్యక్షులు అతుల్యఘోష్ వచ్చారు.

డాక్టర్ ప్రసాద్ భౌతికకాయం ఊరేగింపుగా శ్మశానవాటికకు ఉదయము పదిగంటలకు తీసుకొని వెళ్ళబడింది- వీరి భౌతికకాయం ఉంచబడిన శకటం ముందు కాంగ్రెస్ సేవాదళ వాలంటీర్లు బిహార్ రెజిమెంట్ ముప్పదిమంది సైనికులు ముందు నడచారు-

ఈశకటంలో కేంద్ర హోంమంత్రి లాల్ బహద్దుర్ శాస్త్రి జగజీవన్ రామ్ జయప్రకాశ్ నారాయణ వారినతీమణి డాక్టర్ ప్రసాద్ పెద్ద కుమారుడు మృత్యుంజయ ప్రసాద్ ఆనందమోహన్ సాహేబ్ కూర్చున్నారు-

ఈ ఊరేగింపులో డాక్టర్ రామ్ మనోహర్ లోహియా, జనరల్ కె-ఎం- కరియప్ప, చౌధరీ నారాయణ్ సింగ్, హైకోర్టుజడ్జీలు, రాష్ట్రమంత్రులు, ఉపమంత్రులు, శాసన సభ స్పీకర్ శాసన మండలి అధ్యక్షులు పి-ఎస్-పి స్వతంత్రపార్టీ, జనసంఘం, జార్ఖండ్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థల మూసివేత

హైదరాబాదు, మార్చి 1

భారత తొలి అధ్యక్షులు డాక్టర్ ప్రసాదు మృతికి సంతాప సూచకముగా హైదరాబాదు నగరంలోని అన్ని కేంద్ర రాష్ట్రప్రభుత్వ కార్యాలయాలు వ్యాపారసంస్థలు బ్యాంకులు హైకోర్టు కళాశాలలు పాఠశాలలు మూసివేయబడినవి- ప్రభుత్వ కార్యాలయాలపై జాతీయపతాకం అవనతం చేయబడినది.

## నల్గురు కేరళ కమ్యూనిస్టు నాయకులు

### విడుదలకు ప్రభుత్వ ఉత్తర్వు

త్రివేండ్రం, మార్చి 1

భారతరక్షణ నిబంధనల క్రింద నిర్బంధింపబడిన నలుగురు కమ్యూనిస్టు నాయకుల విడుదలకు కేరళప్రభుత్వం ఉత్తర్వు చేసింది. ఈ నలుగురు టి- వి- థామస్, టి- సి- వాసుదేవన్ పిళ్ళై, టి-ఎల్-మాధవన్ పిళ్ళై, పి-ఆర్-మాధవన్ పిళ్ళై, పి-ఆర్- మంజతరావు, వీరిలో ఇంకొకరు ముప్పది సంవత్సరాల కమ్యూనిస్టులు డి కె [illegible] ఉన్నారు-

## కేంద్ర హోంమంత్రి లాల్ బహద్దుర్ శాస్త్రి

పాట్నా, మార్చి 1

నేపాల్ రాజధాని కాట్మాండుకు వెళ్ళుతూ ఇక్కడికి వచ్చిన కేంద్ర హోంమంత్రి లాల్ బహద్దుర్ శాస్త్రి రాజేంద్రప్రసాద్ మృతిభారతముగా తమపక్షాన్ని ఒకరోజుఆయిదా వేసుకున్నారు. వీరు రేపు ఉదయం కాట్మాండు బయలుదేరుతారు.

## ఢిల్లీలో ప్రభుత్వ కార్యాలయాల మూసివేత

న్యూఢిల్లీ, మార్చి 1

డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ మృతికి సంతాప సూచకగా ఢిల్లీలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు నేడు మూసివేయబడినవి. రాష్ట్రపతి భవనం దౌత్యకార్యాలయాలు అన్ని ప్రభుత్వకార్యాలయాలపై పతాకాలు అవనతం చేయబడినవి- నేడు సుప్రీం కోర్టుగూడా మూసివేయబడింది-

## త్రైమాసిక బహుమతి

బాండ్ల డ్రా

న్యూఢిల్లీ, మార్చి 1

నేడు జరుగబోవు పదకొండవ త్రైమాసిక బహుమతి బాండ్ల డ్రా రాజేంద్ర ప్రసాద్ మృతిభారతముగా రేపటికి వాయిదా వేయబడినది- పూర్వం తెలిపిన రేంద్రాలలోనే ఉదయం 9 గంటలకే ఈ డ్రా ప్రారంభమవుతుంది.

## కృష్ణా-గోదావరి జలాల వివాదం ట్రిబ్యూనల్‌కు

తెంగుళూరు, మార్చి 1

కృష్ణా-గోదావరి నదీజలాల వివాదాన్ని ట్రిబ్యూనల్‌కు నివేదించాలని కేంద్ర ప్రభుత్వానికి మైసూరుప్రభుత్వం ఈవరకే దరఖాస్తు పెట్టుకున్నదని నిన్న శాసనమండలిలో ఆర్థిక మంత్రి టి.డి. బట్టి తెలిపారు.

గవర్నర్ ప్రసంగ అభినందనతీర్మానముపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ విద్యుచ్ఛక్తి నీటివనరులురాష్ట్రములకు సంబంధించిన అంశమయినందున ప్రాజెక్టులచేపట్టే విషయమై కేంద్రాన్ని అనుమతి అడగవలసిన అవసరం గూడా లే

## పెండ్లికన్న ముందు

పెండ్లి తరువాత వైన మీ కెట్టిభారణము వల్ల వైన స్త్రీ పురుష సంబంధములైన గుప్త రోగములు వచ్చిన యెడల 42 సం॥లు అనుభవమును, పరిశోధనమును పొందిన డా॥ కె. హెచ్ (Govt Regd) గారిని సంప్రదించిన క్రొత్త యౌవనమును, పుష్టిని పొందగలరు. మీకెట్టి సంకోచము అవసరము లేదు. కౌషధములతో పాటు విద్యుత్ యంత్రములతో గూడ చికిత్సజరుపబడును. చికిత్స విషయములు రహస్యముగా నుంచబడును. మరా! ఆదివారము నాడు కూడా తెరువబడియుండును.

సంప్రదించు వేళలు: ఉదయం గం॥ 9 నుండి సాయంత్రము 9 వరకు.

**మేనేజర్ కుర్దీవ్ మెడికల్ హాల్**
(1947 స్థాపితము)
బాంబల్లి చమన్, సయీదియాలాడ్ ఎదుట, పబ్లిక్ గార్డెన్ రోడ్,
హైదరాబాద్—ఆం. ప్ర.


పండిత
డి. గోపాలాచార్యులవారి
**అరుణ**
స్త్రీల ఆరోగ్యవిభాగాలకు
ఆయుర్వేదాశ్రమం
ప్రైవేట్ లిమిటెడ్
మద్రాసు-17

రామ, గజ్జి, తదితర చర్మవ్యాధులను శక్తివంతముగా హరింపచేయు
**రింగోజోన్**
RINGOZONE
RINGWORM OINTMENT
కెమికల్ కంపెనీ, బొంబాయి-13

ఆడ్వాంసు బుకింగ్
నేటి నుండి
ఉన్నత 2 తరగతులకు
**ప్యాలెస్**—హైదరాబాద్
**అజంతా**—సికింద్రాబాద్
రెండు థియేటర్లలో నేడు, రేపు 4 ఆటలు:
12-15, 3-15, 6-30, 9-30 గం॥
**గ్రహస్థి**
అత్యద్భుత సాహసోపేతమైన కుటుంబ గాథా చిత్రము
a జెమినీ పిక్చర్
సంగీతం రవి · పాటలు షకీల్ · సంభాషణలు పండిత్ ముఖ్ రాంశర్మ · దర్శకత్వం కిషోర్ సాహూ

4 వ సంయుక్త వారం
శ్రావ్యమైన పాటలు: ఇంపైన పన్నిండు వేళలు గల చిత్రం
జీపీ ఫిల్మ్స్ సమర్పించు:
**మేరీ సూరత్ తేరీ ఆంఖేం**
తా॥ అశోక్ కుమార్, ప్రదీప్ కుమార్, మాధురి, అచలసచ్‌దేవ్, అజాబ్ రేఖ్.
దర్శకత్వం: ఆర్. కె. రాఖన్ సంగీతం: ఎస్. డి. బర్మన్.
**నౌరంగ్** (ఎయిర్ కండిషన్డ్) హైదరాబాద్. **నటరాజ్** సికింద్రాబాద్
నేడు 3 ఆటలు: 3-15, 6-15, 9-30.
— బాలాజీ పిక్చర్స్ విడుదల.


## నెదర్లాండ్సులో పారిశ్రామిక డిజైన్ కేంద్రం

### క్రొత్త నమూనాలు రూపొందించడానికి నవీన అవకాశాలు

అమెస్టర్‌డమ్ మార్చి 1

నెదర్లాండ్సురాజధానియగు అమెస్టర్డామ్ నగరంలో పారిశ్రామిక డిజైన్ కేంద్రం స్థాపించారు-నగరమధ్యలో తళుక్కుగా నిర్మించబడ్డ ఒకభవనంలో నేరరించిన ప్రముఖ పారిశ్రామిక వస్తువుల్ని ప్రదర్శించారు-నెదర్లాండ్సులో సమకాలీన డిజైన్ పద్ధతులు ప్రజలకు పరిచయము చేయడానికి ఈ ప్రదర్శన కేంద్రం ఉద్దేశ్యమైంది-ఒకవైపు వస్తువుల్ని ఉత్పత్తి చేసే పారిశ్రామికవేత్తకు వాటిని ఉపయోగించే సామాన్య ప్రజలకుమధ్య ఒక అనుబంధం ఏర్పడడానికికూడా ఉపయోగపడుతుంది.

వస్తుప్రదర్శనశాలలో దేశ పరిశ్రమలకు సంబంధించిన సమారు ఐదువందలు వస్తువులున్నాయి- డిజైనులో ఉత్తమశ్రేణికి చెందినవిగా ఎంచబడి ప్రదర్శనలో ఉంచబడ్డాయి- ఇందులో మేజాలు, కుర్చీలు, తెరలు, మంచాలు, గాజుసామగ్రి, గడియారాలు, స్కూలు దస్తులు, వీధిలాంతర్లు, బంగీసామానువంటి అనేకంఉన్నాయి- ఇవి శాశ్వతముగా అక్కడఉండవు-రోద్దిమూసాల్లో వీటికి బదులుగా క్రొత్త నమూనాలు ప్రదర్శిస్తారు-అప్పుడప్పుడు సామాను రకాలుగూడా మార్చివేస్తూంటారు-

ఉత్పత్తిచేసే ఉత్పత్తిదారుకు అమ్మకము చేసే విక్రయదారుకు ఈ ప్రదర్శన అనేక నూతన విషయాల్ని పరిచయము చేస్తుంది-ముఖ్యముగా క్రొత్త నమోనాలను పరిచయం చేయడమువల్ల వారికి అనేక క్రొత్త విషయాలు



సింగరేణి కారరీస్ వర్కర్లు, స్త్రీలు తరపున సమూలయిన 5 లక్షల రూపాయల రక్షణ నిధి చెక్కును మేజర్ గురుస్వామి ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డికి కొత్తగూడెం సభలో సమర్పించినప్పటి చిత్రము.

## పోలీసు సబిన్‌స్పెక్టర్ సస్పెన్షన్

(మా విలేఖరి)

నిజామాబాద్, మార్చి 1

ఆర్మూరు తాలూకాలో ఉన్న పింగళ్ పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టర్ శ్రీ సుధాకర్‌రావు యొక్క అవినీతి అక్రమచర్యలపై పోలీసుఅధికారుల దృష్టికి తీసుకొని రాగా, సస్పెండు చేయబడ్డాడని తెలిసినది. ఈ సబ్ ఇన్‌స్పెక్టర్ నిజామాబాద్ రూరల్ పోలీసుస్టేషన్‌లో ఉన్నప్పుడు కూడ అవినితిపర్యలు చేశాడని తెల్సినది.

**బోధన్ డి. యస్ - పి. పై కేసు**

బోధన్ డిప్యూటీమూపరించెందెంటు శ్రీ చిన్నకృష్ణనాయుడు తనకారును నడుపుతుండగా జాన్కంపేటలో 50 సంవత్సరములుగలముసలిస్త్రీకిడ్యాస్ అయి ఆమె స్పృహ తప్పి పడిపోయినది. అస్త్రీని నిజామాబాద్ ఆస్పత్రికి తీసుకవచ్చి చేర్చాడు. నిజామాబాదు రూరల్ పోలీసు డి. యస్. పి. పైన 337,304, ఐ. పి. సి. చట్టం క్రింద కేసును రిజిస్టర్ చేశారు.

తెలుపాయి—ప్రదర్శనశాలకు పక్కనే ఉన్న లైబ్రరికూడా ప్రదర్శన చూడవచ్చిన వారికి విజ్ఞాన ఉపయోగకరముగా ఉంటుంది- ఇందులో నెదర్లాండ్సులో ప్రచురించిన పుస్తకాలే గాక విదేశీగ్రంథాలుకూడా పరిశీలనకయి ఉంచుతారు.

ఉత్పత్తిదార్లకు వలసిన సమాచారముతోపాటు హాలెండ్‌లో తయారయ్యే పారిశ్రామిక వస్తుజాలం ఏ ఏ నమోనాలతో తయారవుతుందో ప్రదర్శన పరిచయము చేస్తుంది. ఉత్తమశ్రేణికిచెందినవి పరిగణింప బడిన వాటికే ప్రదర్శనకు అర్హతగలదు. ఇతరములను ప్రదర్శించరు. ఏఉత్పత్తిదారు అయినా తాను తయారుచేసే వస్తువు ప్రదర్శన యోగ్యమైందని తలిస్తే ఆమెస్టర్డామ్ కేంద్రానికి పంపవచ్చును. అప్పుడు కేంద్రం నిర్వాహకులు నిర్దేశకులకు పంపి యోగ్యతార్హతలను నిర్ణయిస్తారు.

చాల కాలముగా నెదర్లాండ్స్‌లో ఉత్తమ శ్రేణి పారిశ్రామిక డిజైన్లను ప్రోత్సహించడానికి అనేక పథకాల్ని రూపొందించింది. 40 సంవ్ల క్రిందట 1924లో డచ్ ఉత్పత్తిదార్లు కొంతమంది అర్టు అండ్ ఇండస్ట్రీ అసోసియేషన్‌ను స్థాపించారు. దేశంలో తయారయ్యే సమోవులకు బదులుగా సామగ్రి క్రమంగా వ్యాపిస్తుందని వారు వాదించారు. డిజైన్ విషయములో ప్రత్యేక శ్రద్ధ చూపవలసిన అవసరం అవాడే వారు గుర్తించారు. యంత్రాల సహాయముతో డిజైన్‌ల తయారు కావు. డిజైన్‌లు రూపొందించడానికి సృజనాత్మక దృష్టిగల కళాకారులు కావాలి.

దక్షిణ హాలెండులోఉన్న పారిశ్రామిక పట్టణం ఎయిండ్‌హోవెన్‌లో లైట్‌లో యువకులకు శిక్షణకేంద్రం ఒకటుంది. దీనికిచేర్చి పారిశ్రామిక డిజైన్ కేంద్రం కూడా ఉంది. వేరుగా పనిచేసుకొనే విద్యార్థులకు కూడ శిక్షణ యేర్పాట్లు ఉన్నాయి. చాలమంది బోధనాసిద్ధాంతి ఉన్న ఒక పెద్దశాలేకి అది. పగలే కాకుండా రాత్రి సమయములో కూడ శిక్షణతరగతులు నిర్వహిస్తారు. మూడేండ్లు వ్యవధిగల పాఠాంతముచెప్పే తరగతులు కూడా ఇక్కడ నిర్వహిస్తున్నారు.

చిరకాలముగా నెదర్లాండ్స్‌లో ఉన్న డెల్ఫట్ టెక్నికల్ యూనివర్సిటీ వారు పారిశ్రామిక డిజైన్‌లో పోస్టుగ్రాడ్యుయేట్ తరగతి నిర్వహించడానికి పూనుకున్నారు. ఇది యువక ఇంజనీర్‌లకై ఉద్దేశించబడింది.

ఇక కళాకారులు, ఉత్పత్తిదారులు గృహిణులు, విక్రయదారులు ఇత్యాది తరగతులు వారందరికి ఉత్పత్తి రంగములో నూతనపోకడలను ప్రవేశపెట్టడానికి ఒక పద్ధతిగా ఉపయోగపడుతుందని చెప్పవచ్చును.

## నిజామాబాదులో మంచినీటి నరఫరా

(మా విలేఖరి)

నిజామాబాదు, మార్చి 1

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిజామాబాదు పట్టణములో మంచినీటినరఫరా స్కీమును అమలులో పెట్టుటకయి 12 లక్షల రూపాయలు మంజూరుచేసింది- పట్టణములో యీ నరఫరా స్కీమును ప్రారంభించి సుమారు మూడుసంవత్సరములు కావచ్చినా యింతకు స్కీము పూర్తికాలేదు- నిజామాబాదు పట్టణంలో ప్రస్తుతం మున్సిపాల్టివాటర్ వర్క్సు ద్వారా నీరునరఫరాఅగుచున్నది-పట్టణము జనాభా రోజుకు పెరుగుతు ఉన్నది-వేసవికాలములో త్రాగే నీరు కొరత ఇంక ఎక్కువగాఉండును-

కొత్తగా నల్లాలు వెళ్ళనులుకూడా ఇవ్వటంలేదు- ఈమధ్య ముఖ్యమంత్రి నీలంసంజీవరెడ్డి నిజామాబాదుకువచ్చి మున్సిపాల్టి ఈ విషయము తెలుపుకున్నది- వెంటనే ముఖ్యమంత్రి సూపరిన్ టెండెంటు ఇంజనీరు, పబ్లిక్ హెల్త్‌ఇంజనీరును రప్పించి వీలయినంత త్వరలో నీటినరఫరాస్కీమును పూర్తి చేయవలయునని ఆజ్ఞాపించారు- యీ నరఫరాస్కీముకాంట్రాక్టరు నిర్మాణము మందకొడిగాసాగితే జాప్, అలై మాసాలలో పనిపూర్తికాగలదని మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్లు చెప్పారు- ప్రభుత్వం తగుశ్రద్ధతీసుకొని నీటి నరఫరా స్కీమును పూర్తి చేయుటకు తగు చర్య తీసుకొనవలయునని నిజామాబాదు పౌరులు కోరారు.

—

## హత్యచేసి పాతిపెటిన కేసు దర్యాప్తు

(మా విలేఖరి)

నిజామాబాద్, మార్చి 1

ఆర్మూర్ తాలూకా వల్లికొండగ్రామములో గత సెప్టెంబర్ నెలలో లింబయ్యఅను 45 సంవత్సరాల వ్యక్తి హత్యచేయబడి అతని శవము గ్రామసమీపమునఉన్న అడవిలో పాతిపెట్టారనీ పోలీసులువిచారించిన పిదప వైట పడినది. లింబయ్య బంధువులు పోలీసులకు ఫిర్యాదుచేయగా ఒకనిని అనుమానముపై అరెస్టు చేశారు, పోలీసువారు ఇంకా ఈ హత్యకు సంబంధము ఉన్న నలుగురిని అరెస్టుచేసి దర్యాప్తు ప్రారంభించగా శవమును పాతిపెట్టిన స్థలమును చూపించారు. అట్టిశవమును అనుపతిలో పోస్టుమార్టంచేయించారు శవములోని కొన్ని భాగములను హైదరాబాద్‌కు పంపగా పరీక్షచేసిన పిదప హత్యయని తెలుపబడింది. ఆర్మూర్ మునిసిఫ్ మేజిస్ట్రేట్ కోర్టులో హంతకులపై పోలీసుఛార్జిషీట్ దాఖలుచేసివారు. ఈ కేసును ఆర్మూర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ కె. రంగస్వామి దర్యాప్తు చేస్తున్నారు.

—

## గుంటూరుజిల్లాలో రూ. 10 లక్షల విరాళం

### గవర్నర్ పర్యటనలో రక్షణనిధికి ఇవ్వనంకల్పం

గుంటూరు, మార్చి 1

ఈనెల 6వ తేదిన రాష్ట్రగవర్నర్ జనరల్ ఎస్. ఎం. శ్రీనగేష్ గుంటూరుకు వచ్చినప్పుడు యా. 10లక్షల జాతీయ రక్షణ నిధికై సమర్పించాలని గుంటూరుజిల్లా ప్రజారక్షణ కమిటీ నిర్ణయించింది. మార్చి 5, 6 తేదీలలో గుంటూరుజిల్లాలో గవర్నర్ పర్యటిస్తారు.

**అగ్నినిర్వాపక శిక్షణ కోర్సు**

ప్రభుత్వ ఆదేశాన్ని అనుసరించి ఇక్కడి అగ్ని నిర్వాపకదళం నుంచి ఆర్వడం అగ్ని బాధితులకు ప్రథమ శిక్షణ ఇచ్చేకోర్సును 18 రోజులపాటు నిర్వహించింది. దీనికి గుంటూరు పాలిటెక్నిక్‌నుండి 81 మంది విద్యార్థులు హాజరయినారు.

## వ్యవసాయ విజ్ఞానం:-

### నేపియర్ గడ్డి

దీనికే పసుగ గడ్డి అని కూడా అంటారు. ఇది బహువార్షిక జాతి. సాగు విధానంలోనూ, ఆహారపు విలువలోనూ గినిగడ్డికి దీనికి తేడాలేదు. నాటిన తర్వాత మూడు మాసాలకు కోతకు వస్తుంది. తర్వాత ప్రతి రెండు నెలలకు కోసుకోవచ్చు. ఎకరాకు 75 వేల పాదుల వరకు దిగుబడివుంటుంది కాబట్టి పశువులు వాటేకుండు 8 టన్నుల బాగా చీకిన పశువుల ఎరువు మూడు క్వింటల్స్ సింగల్ సూపర్ ఫాస్ఫేటు వేయవచ్చు. ఈ మొత్తమును మూడు దఫాలుగా వేయాలి. బహువార్షిక పశుగ్రాసాలలో నేపియర్ హెచ్చు ఉత్పత్తినిస్తేది. ఒక సంవత్సరంలో అరు కోతలు మొత్తం మీద 2,000 క్వింటాల్స్ దిగుబడి లభించిన సందర్భాలున్నవి.

### పారా గడ్డి

ఇది కూడా బహువార్షిక రకమే. నీళ్ళు నిలవవుండే పల్లపు నేలలోను, ఎక్కువ ఇసకవుండే నేలలోనవుడు కూడా దీనిని పండించవచ్చు. సాధారణముగా గినిగడ్డి మాదిరే, చాళ్ళమధ్య రెండు అడుగుల దూరం, మొక్కల మధ్య 1న్నర అడుగు దూరం వుండాలి, కాండపు మొక్కలనుగాని లేక పిలకలనుగాని చాళ్ళ ప్రక్కన నాటాలి, నెలకు నాలుగు సార్లు నీరు కట్టాలి. ఈ గడ్డిలో మాంసకృత్తులు బాగా వుంటాయి కనుక పశువులు బాగా తింటాయి. దీనిని మూడేండ్ల వరకు వుంచవచ్చు ఎకరాకు 60 వేల పాదుల దిగుబడి వుంటుంది. అమోనియం సల్ఫేటు ఎరువును నాలుగు దఫాలుగా వేస్తేచాలా హెచ్చు దిగుబడి వుంటుంది.

### సన్న నేపియరు

దీనిని కొద్ది నీటి వసరుతోను, వర్షాధారంగాను గినిగడ్డి మాదిరే పెంచవచ్చు. ప్రతి 40 రోజులకు కోతకు వస్తుంది. ఎకరాకు 40 వేల పాదుల వరకు దిగుబడి వుంటుంది.

### ఇతర గ్రాసములు

ఇవిగాక పశువుల మేత కొరకు పెంచబడే జొన్న, మొక్కజొన్న పైరుల సంగతి మన రైతులకు తెలిసినదే. జాడూ చొప్ప దొరికితే స్వర్గ మెందుకురా అన్నదట పశువు. మొక్కజొన్న జాడులో జొన్న జాడులో కంటె మాంసకృత్తుల నిష్పత్తి హెచ్చు. కనుక పశువులకుఅదిమేలైన ఆహారం. మొక్క జొన్నను ప్రత్యేకముగా ఒత్తుగా నల్లి పెంచితే పశువులకు మంచి మేత నిస్తుంది. దంటును ఎప్పటి కప్పుడు కోసి పశువులకు వేస్తే అవి ఆకులనేగాక కాడను కూడా తినగలుగుతాయి, మొక్క జొన్న దంటును పాతరవేసి నిలవవుంచికూడా ఉపయోగించుకోవచ్చు. ఆలచందను కూడా ప్రత్యేకంగా మేతకోసము పెంచవచ్చు. దీని వచ్చిరొట్టు పశువులకు మంచిది. మార్చి నెల వరకు ఆలచంద పైరు పెట్టితే ఎండలు మెడుగా వుండే మే నెల వరకు రొట్ట లభిస్తుంది. జొన్నతోను, మొక్కజొన్నతోను కలిపి కూడా ఆలచందను విత్తవచ్చు, దీనికి గరుములు కత్తిను గరుములు ప్రశస్తమైన నేలలు పెద్దగా దుక్కి కూడా అక్కరలేదు. 60-70 రోజులలో కోతకు వస్తుంది. మొదటి కాపు కాయలు పండటానికి వచ్చే లోపుగా పైరును కోసుకోవాలి, ఆలచంద కాడ మంచి బలమిచ్చే పచ్చి మేత దీనిని పాలిచ్చే ఆవులకు మేపితే పాలెక్కువగా ఇస్తాయి.

తుమ్మ, రావి, గంగరావి, అత్తి, ఇప్ప, మదనంటి చెట్ల ఆకులను పశువులకు మేపవచ్చు. తుమ్మ కాయ, నేరేడు విత్తులు, ఇప్పపువ్వు పశువులకు మంచి పుష్టిగల ఆహారములు.

### కొబ్బరి చెట్లపై నల్లముట్టి పురుగు

కొబ్బరి చెట్ల సమీపముగా నాళనముచేయు నల్లముట్టి పురుగులను తేలికగా వరికట్ట వచ్చును.

ఈ పురుగులు పట్టిన చెట్ల ఆకులపై 0.2 శాతి డి. డి. టి. కలిపిన నీటితో పిచికారి చేయుంటవచ్చును. రెండు కొబ్బరి చెట్ల కొక గ్యాలను చొప్పున చల్లిన సరిపోవును. ఇందు మూలముగా ఒక్కొక్క చెట్టుకు మందుకై ఒక అణా మాత్రమే ఖర్చగును. కిటెంచి మేలెంచమన్నారు పెద్దలు. ఎందుకైనా మంచిది. ఈ పురుగులు పడ్డ తోటలకు ప్రక్క నున్న కొబ్బరి తోటలకు కూడా పురుగుపట్టక పోయినప్పటికీ ముందుగనే 0.1 శాతి డి. డి. టి. మందును కొట్టిన యీ పురుగు పడకుండా కాపాడ వచ్చును. వర్షమంత ఎక్కువగా పడని చోటులందు డి. డి. టి. మందుకు బదులు 0.2 శాతి బి. హెచ్. సి. మందును చల్లిన మంచిది.

ఈ పురుగులను తినెడి (మరొక పురుగులు) పరాన్న భోక్తులు గలవు. వాటిచే నీ కొబ్బరి మొక్కలను పట్టు పురుగుల నష్టమును నివారించ వచ్చు. కొబ్బరి పరిశోధనా కేంద్రములందు నీపరాన్న భోక్త అనెక్కువవృద్ధిచేయుచున్నారు. ఆయా రాష్ట్రప్రభుత్వము లీ పరాన్న భోక్తలను ఎట్టి ఖర్చు లేకుండా యీ వల్లముట్టి పురుగులు పడినచోటుల తెల్ల పరఫరా చేయుట కేర్పాట్లు చేసినవి. ఆంధ్రప్రదేశ్‌నందు రాజోలు (తూర్పుగోదావరి జిల్లా) నుండి పరాన్న భోక్తపురుగులను తెప్పించుకొనవచ్చును.

### కొబ్బర మొక్కలను నాశనము చేయు కొమ్ము పురుగు (వెన్నెముక్కు పురుగు)

ఈ పురుగు లొడ్డుగా, పల్లగా నుండును. దీని నెత్తిన కొమ్ముండును. ఈ కొమ్ము పురుగులను తేలికగా నాశనం చేయవచ్చును.

ఈ కొమ్ము పురుగు మొవ్వ ఆకులందు గొరకడి వాటిని తిని వేయును. 5 శాతి "క్లోర్డేను" మందును, ఇసుకతో సమపాళ్ళుగా కలిపి ఆ మిశ్రమమును కొబ్బరిమట్టల మొదళ్ళ యందును, ఆకులనే యీ పురుగులు చేసిన రంధ్రముల వద్దను పెట్టవలెను. ఈ విధముగా కొబ్బరి చెట్టుల తలలపై నుండు పెట్టినప్పుడు దాదాపు మూడు నెలల వరకు కొమ్ము పురుగులు వాటి దెబ్బతకు రావు.

మామూలుగా పెంట పోగులందు కన్పించు లద్దె పురుగులే ఈ కొమ్ము పురుగులుగా మారును. అందు చేతనే పెంట పోగులపై బి. హెచ్. సి. తేక "ఆల్ డ్రిను" మందులను చల్ల వలసి యుండును. ఒక గ్యాలను నీటిలో 50 శాతి (నీటిలో కలిసే) బి. హెచ్. సి. పొడినొక పొచ్చు చొప్పున కలుపవలసి యుండును. "ఆల్ డ్రిను" అయిన 12న్నర గ్యాలన్ల నీటిలో 40 శాతి నీటిలో కలియు పొడిని ఒక పొచ్చు చొప్పున కలుప వలసి యుండును.

### జొన్న పిలక పైరు

మహారాష్ట్రమునందు తక్కువ కాలములో పైరుకువచ్చు జొన్నవంగడములు తయారైనవి, తన్మూలముగా కోయంబత్తూరు జిల్లాలోని రైతులు, తల్లి పైరుకోసినతరువాత, పిలకపైరు నుండి లాభపాటిగా జొన్నలను పండించుచున్నారు.

ఈమధ్య కొత్తగా బయల్వెడలిన కో. 12. అను వంగడము విత్తిన 85 రోజుల కే కోతకు వచ్చును, కో. 18. అను వంగడము 90 రోజులకు కోతకు వచ్చును.

ఈజిల్లాలో "వెల్లెయిలోరి" అను రకమును కావుల కాండ మార్చిలో విత్తి, జూనులో కోసెదరు. తరువాత మరల ఆగస్టు, సెప్టెంబరులోనే విత్తెదరు.

పిలక పైరును పెంచుట కనువుగా, ఈ జొన్న వంగడములను మరింత ముందుగా అంటే ఫిబ్రవరి మూడవ వారంలో విత్తిన, మే మూడవ వారములో కోతకువచ్చును. కోత కోయిన పుడా రంగుళములు ఎత్తువరకు దుబ్బులు వదలి కోయవలెను. తరువాత నీరుపెట్టవలెను.

ఇక యీవిధంగా పెంచిన పిలక పైరుదంటు సన్నముగా నుండును మొక్కలు కూడా తల్లిపైరు కంటె తక్కువగనే పెరుగును. ఈపిలక పైరు, తల్లిపైరు కోసినతరువాత 70 నుండి 75రోజులకు కోతకువచ్చును. అంటే జులై, ఆఖరువారములో కోత కోసెదరు.

ఆగస్టు మొదటి రెండు వారములలో ప్రత్తివిత్తుటకుగాను పొలమును దున్ని తయారుచేయు రైతులీపద్ధతిని చల్లి, పిలక జొన్న పైరులను రెంటిని పైరుచేసి లాభమునుపొందుచున్నారు.

**"ఆఫ్రికన్ హార్స్ సిక్నెస్"**

గుర్రాలకువచ్చు "ఆఫ్రికన్ హార్స్ సిక్నెస్"అనే తుంగాత్త జబ్బు రెండేండ్ల క్రితమే మన దేశంలో ప్రవేశించింది. కొద్దిరోజులలో ఈజబ్బు ఎన్నోగుర్రాలను తనపట్టును పెట్టుకున్నది- గాడిదలు, కంచర గాడిదలకు కూడా ఈ జబ్బు అంటుకుంటుంది.

కొన్ని రకాల దోమలవలనమా, అలాగే గుర్రాలనుకుట్టి రక్తం పీల్చు కొనే మరికొన్ని ఈగలవలనమా ఈ జబ్బు వ్యాపిస్తుంది. ఒకసారి జబ్బు గమకవస్తే ఆగుర్రాన్ని రక్షించటానికి కెలాంటి అవకాశమూలేదు. అది తనిసోవలసిందే.

ఈజబ్బు రాకుండాదేయుటకునేడు టీకాలమందు కనిపెట్టబడింది. ఉత్తరప్రదేశంలో ఇజ్జాత్‌నగరునందు శాస్త్రీయ పశు చికిత్సా పరిశోధనాసంస్థ గలదు. అందు టీకాలమందు ఉత్పత్తి చేయబడి, అన్ని ప్రాంతాలకూ పరఫరా చేయబడుతోంది. ఈటీకాలు వేసిన గుర్రాలకు ఈకొత్త జబ్బురాదు. మార్చి నుండి మేనాసంవరకు టీకాలువేయుటకు కాలమనువైన కాలమైనప్పటికీ, సంవత్సరపు పొడవునా టీకాలు వేయవచ్చును. టీకాలువేసిన మూడు నెలల తర్వాతనే యీమందుజబ్బురాకుండా చేస్తుంది.

పశుత్వ పశుసంవర్ధక శాఖవారు ఈటీకాలను గుర్రాలకు, గాడిదలకూ ఉచితంగా వేస్తారు.

గుర్రాలను పెంచేవారు, గుర్రపు శాలలను పరిశుభ్రంగా వుంచేటట్లు చూడాలి. ఈ జబ్బు ఇదివరకొకసారి వచ్చినచోట గుర్రాలకు జ్వరంరాకుండా చూచుకోవాలి. ముఖ్యంగా పాయంత్రపు వేళలందు జ్వరంగనుక వస్తే "ఆఫ్రికన్ హార్స్ సిక్నెస్" జబ్బు పట్టిందని నిర్ధారణ చేసుకోవచ్చు. అలాంటప్పుడు జ్వరంవచ్చిన గుర్రాలను వేరుచేసి, విడిగా కట్టివేయాలి. వెంటనే దగ్గరలోనున్న పశు వైద్యశాఖాధికారికి తెలియపర్చాలి.


నేడు, రేపు
**11-30 గంటలకు**
ప్రత్యేక ఆట:
**భాగ్యరేఖ**
(తెలుగు)
తా॥ ఎన్. టి. రామారావు, జమున, జానకి, రేలంగి.
**లిబర్టీ**
హైదరాబాద్

నేటి రాత్రి
పారథి స్టూడియోస్.
**ఆత్మబంధువు**
దర్శకత్వం: రామకృష్ణ
**రీగల్**—హైదరాబాద్
ఆటలు: 2-30, 6-00, 9-30.
—నవయుగ.

16 వ సంయుక్త వారం
జయంతి పిక్చర్స్ వారి
**శ్రీ కృష్ణార్జున యుద్ధము**
(తెలుగు)

**ప్రభాత్**—హైదరాబాద్
3 ఆటలు: 2-45, 6-15, 9-30
**ప్యారడైజ్**—సికింద్రాబాద్
ఆటలు: 2-30, 6-30, 9-45
—విజయ విడుదల.

8 వ సంయుక్త వారం
జూపిటర్ పిక్చర్స్ వారి
**వాల్మీకి**
దర్శకత్వం: సి. ఎస్. రావు. సంగీతం: ఘంటసాల
తా॥ ఎన్. టి. రామారావు, రాజసులోచన, రఘురామయ్య, పద్మజాక్షం, మీనాకుమారి, రాజనాల, శాంతారావు.
**సాగర్**—హైదరాబాద్ **మనోహర్**—సికింద్రాబాద్
ఆటలు— 2-45, 6-00, 9-30.
రాజరాజేశ్వరి-వరంగల్ అశోక్-నిజామాబాద్
—ఉస్మానియా విడుదల.

నేటి రాత్రి నేటి రాత్రి
శ్రీకృష్ణులు పొగడుచున్న మహత్తర చిత్రం
నవీన చిత్రాల వారి:
**సవతి కోడుకు**
(తెలుగు)

దర్శకత్వం: వై. రంగారావు. సంగీతం: టి. వి: రాజన్ & నాగేంద్ర. సత్యం.
తా॥ ఎన్. టి. రామారావు, గుమ్మడి, రేలంగి, వి. ఎస్. ఆర్. చదలవాడ, వంగర, బాలకృష్ణ, బ్రహ్మం, జానకి, గిరిజ, వసంతి, హేమలత, లీల.
**దిల్ షాద్** హైదరాబాద్ **రాజేశ్వర్** సికింద్రాబాద్
నేడు, రేపు 4 ఆటలు:
ఉ॥ 11-00 మ॥ 2-15, సా॥ 6-00, రా॥ 9-30.
మరియు మార్కండేయ- వరంగల్
—ఎస్. ఎస్. ఎ. పి. విడుదల.

4 వ సంయుక్త వారం
అరుదా ఫిల్మ్స్:

సోమవారవ్రత మహాత్మ్యం

(తెలుగు)

శ్రీ కాంతారావు, బాలకృష్ణ, సత్యనారాయణ, దేవిక, ఆదోనిలక్ష్మి, అరుణశ్రీ.

దర్శకత్వం:
ఆర్. యం. కృష్ణస్వామి

సంగీతం:
వేణు

కమల్ - హైదరాబాద్
అలంకార్ - సికింద్రాబాద్
ఆటలు: 2-30, 6.00, 9-30 గం॥
2 వ వారం
శ్రీనివాస్ పిక్చర్స్ ప్యాలెస్
వరంగల్
—పూర్ణా పిక్చర్స్ విడుదల.


## నగర వార్తలు

అలియాబాదులోని నీలకంఠ కళానికేతనము ఆధ్వర్యాన మార్చి 31 వ తేదీ రాత్రి 7 ఘంటలకు రెడ్డి జనసంఘ భవనములో మాజీరాష్ట్రపతి "భారత రత్న" డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ సంస్మరణార్థము సంగీతసభ జరుగును. శ్రీ దేవేందర్‌పురి గోస్వామి ప్రభృతులు ప్రవంగిస్తారు.

... ....

మార్చి 31 వ తేదీ సాయంత్రం 6 గంటలకు హైదరాబాద్ పెట్రోల్ వాలీబాలు అసోసియేషన్ జనరలు బాడీ సమావేశము ఈసంఘ కోశాధికారి ఎల్. వెంకటరామారెడ్డి ఇంట జరుగుతుంది

.... ....

### రాష్ట్రమంత్రి అహ్మదలీఖాన్ సంతాపం

హైదరాబాదు, మార్చి 1

డాక్టర్ ప్రసాద్ మృతికి ఆంధ్రదేశ్ పబ్లిక్ వర్క్స్ మంత్రి మీర్ అహ్మదలీఖాన్ సంతాపాన్ని వెలిబుచ్చుతూ దేశం స్వాతంత్ర్యోద్యమపు గొప్పనైనికుని కోల్పోయిందన్నారు. డాక్టర్ ప్రసాద్ జీవితం పూర్తిగా త్యాగమయమనదినిముందు తరాలవారికి ఆదర్శమయినదని వీరు అన్నారు.

### సైనికులకై స్వెట్టర్ల అల్లిక
(మా విలేఖరి)

సికిందరాబాద్, మార్చి 1

విజాగపాటం శక్కర్‌నగర్ ప్రాంతంలోని కార్మికులు, కర్షకులు దేశరక్షణనిధికి తమమధ్యలతలకొలదియాపాయలు సమర్పించిన విషయం పాఠకులకు విదితమే. ఇచ్చట మహిళలుకూడా దేశజాయకులపిలుపును పురస్కరించుకొని దేశరక్షణకై శక్తికొలదిపోడ్పడినారు. జిల్లా డిపెన్స్ కమిటీ సభ్యురాలయిన శ్రీమతి కమలా కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఈ దిగువ పట్టుదారాంధ్రుమన జవానులకొరకు స్వెట్టర్లను తయారుచేసి పంపుచున్నారు. ఇంకా స్వెట్టర్ల వలువరు అల్లుచున్నారు.

# ఇండియాకు విదేశసహాయం: మన ప్రజాస్వామ్యానికే వారివోటు

స్వాతంత్ర్యరి వచ్చిన దగ్గరనుంచి, ఇండియా త్వరితగతిని ఆర్థికాభివృద్ధిని సాగించడమే తన ముఖ్యలక్ష్యముగా పెట్టుకుని, అరిదుకు సర్వశక్తులా కృషిచేస్తూ వచ్చింది. కింగ్స్‌లే మార్టిన్ అన్నట్టు, "భారత దేశము ఆదరాబాదరాగా ఆడంగు చేరుకోవాలని తొందర పడుతోంది. అలా తొందర పడడం అవసరమూ, సముచితమూ కూడా ఇండియా తన ప్రజాస్వామ్యాన్ని సురక్షితంగా కాపాడుకోవాలంటే, శీఘ్రగతిని ఆర్థికాభివృద్ధి సాగించడమే అందుకు మార్గం.

ఈ కృషిలో ఇండియా అనేక విదేశాల సహాయ సంపత్తి వినియోగించుకోవాల్సి వచ్చింది. ఘుమారు 20 విదేశాలూ, ప్రపంచ బ్యాంకుతోసహా అనేక అంతర్జాతీయ సంస్థలూ కలిసి ఇండియాకు మొత్తం రు. 8,786 కోట్ల సహాయాన్ని ఇరవైవరకు ఇవ్వజూపాయి. దాంట్లో ఈసహాయములో రు. 1,968 కోట్ల సొమ్మును మాత్రమే నికరంగా వినియోగించుకోవడము జరిగింది.

వివిధ విదేశాలనుంచి ఇండియాకు ఇంతవరకు అందిన ఆయా రకాలసహాయాన్ని పరిశీలిస్తే కొన్ని ముఖ్య విషయాలు స్పష్టమౌతాయి.

ప్రపంచంలో పురోగామి రాజ్యాలు ఇందులోని అన్నీకూడా ఇండియాకు సహాయ సంపత్తులు అందజేశాయి. ఒకవంక పాశ్చాత్య రాజ్యాలనుంచి, మరోవంక సోవియెట్ కూటమి నుంచి కూడా ఈసహాయం అందింది.

అమెరికా, బ్రిటెన్, పశ్చిమజర్మనీ రష్యాలే కాక మనకు సహాయపడిన విదేశాల జాబితాలో కెనడా, జపాన్, యుగోస్లావియా, పోలెండ్, ఆస్ట్రేలియా, హంగేరీ, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా, నార్వే, స్విట్జర్లాండ్, ఇటలీ, బెల్జియం మొదలైన రాజ్యాల పేరు చేరివున్నాయి ఇక ప్రపంచ బ్యాంకు, సమితి ప్రత్యేకనిధి, అంతర్జాతీయ సంస్థలద్వారా కూడా మనకు సహాయం అందజేయబడింది.

ఇలా మనకు లభించిన మొత్తము విదేశీ సహాయములో ఘుమారు 90 శాతం ఋణాల రూపేణా వచ్చింది. దీనినిబట్టి గ్రాంట్లకంటె ఋణాలు పుచ్చుకోవడమే ఇండియాకు ఎక్కువ అభిమతమని స్పష్టమౌతుంది.

తన ఆర్థిక వ్యవస్థను శరవేగంతో అభివృద్ధి పరుచుకోగలందులకై ముఖ్యముగా యంత్రసామగ్రి రూపేణా, సాంకేతిక విజ్ఞానం రూపేణా ఈవిదేశ సహాయములో అధికభాగము తనకు లభించాలనికూడా ఇండియాకోరుతూ వచ్చినట్లు అవగతమౌతుంది.

### పరాధీనతకాదు-స్వయం సహాయం

ఈ ఆర్థికాభివృద్ధి కృషిలో భారత జాతి స్వయం కృషే ముఖ్యభాగమని విదేశీ సహాయం కేవలం అందుకుడుపాటు దృక్పథం మాత్రమేనని కూడా తేలుతోంది. స్వాతంత్ర్యము వచ్చిన దగ్గర నుంచీ ఇండియా వినియోగించుకున్న మొత్తం విదేశీసహాయము సగటున సాలుసరిగా ఘుమారు రు.180 కోట్లు ఉంటుంది. ఏటా మన మొత్తము జాతీయ ఉత్పత్తి సగటున రు.10,000 కోట్ల పైచిలుకు ఉంది. దీనినిబట్టి విదేశీ సహాయం, దామాషాను, ఇందులో ఘుమారు ఒక శాతము మాత్రమే వున్నట్లు లెఖ్ఖ తేలుతోంది. మరోవిధంగా చూస్తే అంటే గడచిన 15 సంవత్సరాలలోనూ దేశములో పెట్టిన మొత్తం పెట్టుబడిదృష్ట్యా పరిశీలించి చూస్తే, విదేశీ సహాయము ఇందులో కూడా 10 శాతానికి లోంత తక్కువే వున్నట్టు స్పష్టం.

అయితే విదేశాలుఇంతవరకు ఉదారంగా అందజేసిన భూరి సహాయాన్ని తక్కువ పరచడం దీనిఉద్దేశ్యంకాదు. నిజానికి యీ సహాయం ధర్మమా అని ఇండియా ఆధునిక సాంకేతిక విజ్ఞానాన్ని, నైపుణ్యాన్ని, యంత్రసామగ్రిని సేకరించుకోగలిగింది. ఉక్కుకర్మాగారాలు, ఎరువుల ఫ్యాక్టరీలు, లోహాల ప్రాసెస్టులు, మొదలైన నవివిధంగా మనం స్థాపించుకోగలిగాం. మన ఆర్థికవ్యవస్థ ఇంక బలపడిస్వావలంబనగా అయ్యేవరకూ, మరికొన్ని సంవత్సరాల పాటు విదేశాలనుంచి సహాయసంపదలు మనకు అందుతూనే ఉండవలసి వుంటుంది. విదేశీ సహాయం ఆర్థికాభివృద్ధిని త్వరితపరచేసాధనంగా ఇండియా పరిగణిస్తోంది. దీర్ఘకాలంపాటుపోరాటం సాగించి, అట్టకష్టాలుపడి ఆర్జించుకొన్న మన స్వాతంత్ర్యాన్ని, ప్రజాస్వామ్యాన్నికలకాలం నిలువుకోవాలంటే, దేశాన్ని ఆర్థికంగా అభివృద్ధి పరచుకోవడము అవశ్యకమని మన విశ్వాసం.

### ఎప్పుడూ క్రింది చెయ్యేకాదు

ఆర్థిక సహాయం విషయములో ఇండియాకుగల ఈ దృక్పథమే మన కన్న పేదవైన ఆసియా, ఆఫ్రికా దేశాలతో మన ఆర్థిక సంబంధాలలో కూడా వ్యక్తమౌతోంది. ఉదాహరణకు కొలంబో ప్రణాళిక క్రింద ఈ ప్రాంతములోని దేశాలకు ఇండియా అందజేసిన సహాయంచూస్తేమనదేశం ఇరదులో జపాను తర్వాత స్థానము ఆక్రమిస్తుంది. ఒక్క నేపాల్ అభివృద్ధికే ఇండియా ఇంతవరకుఘుమారు రు. 25 కోట్ల సహాయాన్ని అందజేసింది. ఆఫ్రికా ఆసియా దేశాలకు ఇండియా ఇస్తున్న సహాయానికి పరిమితులంటూ ఏమైనాఉంటే అవి-ఇండియాతనవ్యక్త అవసరాలను తీర్చుకోవలసివుండడము మన సాంకేతిక విజ్ఞాన స్థాయి, వీటిని బట్టే ఉంటాయి.

### సున్ ఎట్ సన్ సూక్తి

పరదేశాల సహాయంతో తమఆర్థికశక్తిని పెంపొందించుకున్న దేశాలు, చరిత్ర పరిశీలిస్తే, ఆసంఖ్యాంగా కనిపిస్తాయి. ఇలాంటి దేశాలలో ముఖ్యముగా చెప్పుకోదగిన రెండు దేశాలు-రష్యా, చైనా. లెనిన్ హయాంలో రష్యాలో విప్లవానంతరం అనేక పంచవర్షరాలపాటు, రష్యా తన ఆర్థికాభివృద్ధినిమిత్తం విదేశీసహాయాన్నే కాక విదేశాలనుండి సాంకేతిక నిపుణులను, విజ్ఞానాన్ని రకరకాల సింధన సామగ్రిని అపారంగా దిగుమతి చేసుకొని వినియోగించుకున్నది.

విదేశీసహాయాన్ని గురించి చైనా విప్లవప్రవర్తకులు, డాక్టర్ సున్ ఎట్ సన్ అన్న మాటలుఇవి: "దినికంతకీ; చైనావాకార్మికుల దుర్భర పరిస్థితులకు నివారణోపాయం విదేశీ పెట్టుబడి: విదేశీనిపుణుల సహాయంతో దేశంలో పారిశ్రామికాభివృద్ధిని సాధించడమే. పారిశ్రామిక ప్రగతి విషయంలో యూరప్, అమెరికాలు మనకంటె బాగా నూరేండ్లు ముందు ఉన్నాయి. కాబట్టిమనం త్వరలో వారిని అందుకోవాలంటే మనంకూడా వారి పెట్టుబడిని ముఖ్యంగా వారి యంత్ర సామగ్రిని వినియోగించుకోవాల్సి ఉంటుంది. నేటికి చైనా అధికేశలు తమకు డాక్టర్ సున్ ఎట్ సన్ దేవుడువంటివాడని చెప్పుకుంటూవుంటారు. అ సున్ ఎట్ సన్ విదేశీసహాయాన్ని ప్రస్తావించి మరోముక్కకూడాచెప్పారు. స్వాంతంత్ర్యాంతర్జాతీయ సహకారంవల్ల ఒప్పవిధంగా మానవసౌభాగ్యం పెంపొందుతుందికూడా అన్నారాయన. ప్రభుత్వోద్యోగుల అవినీతికి అస్కారమివ్వకుండా, విదేశీసహాయంతో మనదేశం ఒకరులను అభివృద్ధిపరుచుకోగలిగినట్లయితే. ఆటుమనతో సహకరించే దేశాలకూ, ఇటుచైనాకుకూడా అది లాభదాయకం అయ్యేట్లయితే చైనా ప్రజలు అందుకుతప్పకుండా హర్షిస్తారు అన్నారు సున్ ఎట్ సన్. అంతేకాదు ఈలక్ష్యాలను సాధించేనిమిత్తం విదేశీ ఋణదాతలకు అవసరమైన రక్షణలు అన్నీకూడా కల్పించడానికి ఆయన సిద్ధపడ్డారు. వ్యవస్థాపకులను, నిర్వాహకులనూ, నిపుణులనూ, తమకు సరఫరా చేయవలసింది కూడా ఆయన కోరారు,

"అంతర్జాతీయసహకారంతో చైనా అభివృద్ధి"అన్న పేరుతో డాక్టర్ సున్ ఎట్ సన్ ఒక సిద్ధాంత గ్రంథాన్ని కూడా తయారు చేశారు. అందులో ఆయన విదేశీసహాయం ఆవశ్యకతను, అట్టిసహాయాన్ని ఆకర్షించడానికి తీసుకోవలసిన ప్రోత్సాహక చర్యలను పుక్కిగంగా వివరించారు.

### మాన్ హాయాలో చైనాకు సహాయం

అయితే ఇక మాన్ హాయాలలో చైనా చేసింది ఏమిటి? 1950లో రష్యాతో కుదుర్చుకున్న ఒక పంచవర్ష ఒడంబడిక క్రింద చైనా అదేశం నుంచి మొత్తం 800,000,000 డాలర్లకు సమానమైన సహాయాన్ని పొందింది. ఈ సహాయం ఆర్థిక కూపంలోనూ సాంకేతిక కూపంలోనూ, రెండు విధాలా అందింది. 141 పరిశ్రమల నిర్మాణ, పునర్నిర్మాణ కార్యక్రమాలలో ఈసహాయం తమకు ఎంతో తోడ్పడినట్లు, రష్యా ప్రభుత్వాన్ని 1958 సెప్టెంబర్ లో అందజేసిన ఒకపండేశంలో మావ్ సేటుంగ్ తెలియజేశారు. యీ కార్యక్రమం పూర్తి అయినప్పుడు చైనాలో భారీ పరిశ్రమల ఉత్పత్తి శక్తి అపారంగా పెరుగుతుందని పెంగ్‌లో 1954 జనవరి 1 నాటి పీపుల్స్ చైనా పత్రికలో స్పష్టపరచారు.

### విదేశ సహాయంవల్ల ఇండియా తటస్థ విధానం మారిందా?

విదేశ సహాయ కార్యక్రమంవల్ల ఆర్థిక, రాజకీయరంగాలలో ఇండియా క్రియా స్వాతంత్ర్యానికి ఏమైనా భంగం వాటిల్లిందా? ఇండియా సంపూర్ణ స్వారాజ్యానికి, ఇందుమూలముగా అవధులేమైనా ఏర్పడ్డాయా? పెకింగ్ పదేపదే చాటి చెబుతున్నట్టు, పాశ్చాత్య సామ్రాజ్య వాదం ఇండియాను కాటువేసిందా?

ఈ ప్రశ్నలనిబట్టి "కాదు" అనే చరిత్ర స్పష్టంగా అవగతమౌతోంది. సూయజ్ విషయంలో ఇండియా బ్రిటన్‌లో సంఘర్షణ పడింది అలాగే సమితిలో చైనా ప్రవేశం విషయమై కూడా ఇరిడియా తన స్వంత మార్గాన్నే అనుసరించింది. ఈ విషయంలో అమెరికా వైఖరికి, ఇండియా వైఖరికి ఉత్తర దక్షిణధ్రువాలు ఉన్నంతతేడా? అమెరికా మంచి ఇండియాకు విరివిగా సహాయం అందుతూ వచ్చినా రాజకీయ లక్ష్యసాధనకోసం అణు యుద్ధ ఆగాధపు అంచువరకు దిగడానికికూడ వెనుదీయరాదన్న స్వర్గీయ డల్లెస్ సిద్ధాంతాన్ని ఇండియా సుతరామూ అమోదించలేదు. అంతేకాదు. ఇలాగే ఇంకా అనేకవిషయాల విషయంలో-ఐసెన్‌హోవర్ సిద్ధాంతం. ఇండోచైనా, కొరియా యీ మొదలైన వాటిలో-భారతీయ వాణి విలక్షణమూ, విశిష్టమూ అయినదిగా ప్రపంచానికి కనిపించింది.

భారతదేశం ఆర్థికాభివృద్ధి కోసం పుస్కలముగా సహాయాన్ని అందజేస్తున్న మిత్రరాజ్యాలకు చికాకు కలిగినా లెక్క చేయకుండా. కాంగో సమస్య, సమితి కార్యదర్శికాలయంలో రష్యా "త్రిమూర్తి" ప్రతిపాదన మొదలైన విషయాలలో ఇండియా అచంచలముగా తన అలీన విధానాన్ని అనుసరిస్తూ వచ్చింది.

భారతదేశానికి యీ అనేక పంచవర్షరాలుగా సహాయము చేస్తున్న వివిధదేశాల జాబితా చూస్తే, ఇండియాలో ప్రజా స్వామ్యానికి ఆర్థికాభివృద్ధికి దోహదం చేసే నిమిత్తం తమ పెట్టుబడి సద్వినియోగము కాగలదని అని భావిస్తున్నట్టు స్పష్టమౌతుంది. ఇందువల్లనే అటు థిలాయ్‌లోరష్యా, ఇటు దుర్గాపూర్‌లో బ్రిటిష్‌వారు, అక్కడ రూర్కెలాలో పశ్చిమ జర్మనులూ ఉక్కు కర్మాగారాలను నెలకొల్పారు. వీటికితోడు యిప్పుడు భొకారోలో అమెరికన్లు కూడా ఇంకో ఉక్కు యంత్రాగారాన్ని నెలకొల్పాలని ఆలోచిస్తున్నారు.

దేశములోని వివిధ ప్రాంతాలలో ఆయా ప్రాజెక్టులను నిర్మించడంలో రష్యా, జెకోస్లావాకియా, పోలెండు, హంగేరీ మొదలైన రాజ్యాలన్నీ కూడా ఇండియాకు యథాశక్తిగా తోడ్పడుతున్నాయి. అలాగే అమెరికా బ్రిటన్, పశ్చిమ జర్మనీ, యింకా అనేక దేశాలు-కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, నార్వే, స్విట్జర్‌లాండ్, యుగోస్లావియా. జపాన్, ఇటలీ, యివి అన్నీ, మన దేశానికిసహాయము పడో రూపేణాఅందజేస్తున్నాయి.

విదేశాలనుంచి సహాయము పుచ్చుకోవడము సామాన్య వాదానికి తల ఒగ్గడమే అని పెకింగ్ ఆరోపణ. పాశ్చాత్య రాజ్యాలు ఇండియాకు చేస్తున్న ఆయుధ సహాయాన్నిగురించి పెకింగ్ అంతులేని దుష్ప్రచారాన్ని చేసింది, కాని అసలు విషయం ఏమిటి?

"మన మాతృదేశ సంరక్షణకోసం ఏ చర్యలు అవసరమైతే వాటినన్నిటిని మనం తీసుకోవాలి. ఈపవిత్ర ధర్మనిర్వహణలో మనకు సహాయం చేయగోరుతున్న మిత్ర దేశాలనుంచి అన్ని విధాల అందదండలు పొందాలి. కేవలం పోరాటం జరపాలన్న ఆతురతతో కాక మనదేశాన్ని కాపాడుకోవాలన్న ఆసక్తితో పోరాడుతున్నామన్న విషయం గుర్తించుకోవాలి. స్వాతంత్ర్యరి మనుగడకు స్వేచ్ఛా సమాజం ఉనికికి సంబంధించిన సమస్యయిది. ప్రపంచ శాంతి సంరక్షణకు సంబంధించిన విషయం యిది" అని ప్రధానమంత్రి నెహ్రూ మొన్న డిసెంబరు 10న లోక్‌సభలో ప్రసంగిస్తూ ఉద్ఘాటించారు.

నిరుడు అక్టోబరు 20 నచైనీయులు ఇండియాపై భారీ ఎత్తున దురాక్రమణ జరిపిన తరువాత అనేక మిత్ర రాజ్యాల సానుభూతి కోసం, అండదండలకోసం ఇండియా వారిని కోరింది. దరిమిలా చైనా దురాక్రమణదారుని తరిమి కొట్టడానికి ఆయుధ సామగ్రి పరఫరా విషయమై బ్రిటన్, అమెరికాలలో ఇరిడియా కొన్ని ఏర్పాట్లు చేసుకుంది.

విదేశాలనుంచి సహాయం అరిదుతూనే పున్నా ఇండియా తన అలీన విధానాన్ని ఎన్నడూ ఎంతమాత్రం విడనాడుకోలేదు. తన విచక్షణాసారం మంచిచెడ్డలను నిర్ణయించుకొనే తన స్వంత వాక్కుమ ఇతరులకు కుదువ పెట్టలేదు. ఏదేశంతోగాని ఇండియా ఇప్పటి విపత్కర పరిస్థితిలో కూడా సైనిక సంధియేదీకుదుర్చుకోలేదు.

### తటస్థ విధానానికి విదేశాల మద్దతు

యీవాడు చైనా దురాక్రమణ ప్రమాదాన్నిఎదుర్కోవడంలో మనకు సహాయపడుతున్న దేశాలే ఇండియా తన అలీనవిధానాన్ని వదులుకోవడం మ చిదికాదని స్పష్టంగా గుర్తించాయి. ప్రధాన మంత్రి నెహ్రూ ఇటీవల లోక్‌సభలోఅన్నట్లు "మన అలీన విధానాన్ని ఆమోదించనిదేశమంటూ ప్రపంచంలో ఏదైనా వుంటే అది ఒక్క చైనాయే".

అమెరికా నుంచి ఆయుధ సహాయాన్ని పొందడంవల్ల ఇండియా తన తటస్థ విధానాన్ని వదులుకున్నట్లు అయిందని పెకింగ్ చేస్తున్న విలాపం కేవలం మోసకారితనమే.

ఎర్రచైనా నాయకులు యీ సందర్భంలో మొనలికన్నీరు కార్చుతున్నారనడానికి నిదర్శనంగా ఒక్కటి చేస్తే చాలు. క్రిందటి యుద్ధకాలంలో భారీ యెత్తున అమెరికానుంచి ఆయుధసహాయము పొందటానికి వారికి ఎలాంటి ఆక్షేపణలుగానీ, అభ్యంతరంగానీ లేకపోయిందని మనం గుర్తుచేసుకోవాలి. ఆపనులో సాగించిన యుద్ధంలో చైనాకమ్యూనిస్టులు అమెరికా నుంచి ఆయుధ సామగ్రులు, విరివిగా చెప్పించుకోవడమేగాక వారిసలహాదారులను కూడా పిలిపించుకున్నారు. ఈ సహాయాన్ని మాత్రం చాల సంతోషంతో స్వీకరించి, జపాన్‌ను ప్రతిఘటించడంలో సహాయంతో తమకు సహాయపడినందుకు అమెరికాను ఆయన యెంతో కృతజ్ఞతతో వేనోళ్ళ కొనియాడారు.

ఇండియాకు చైనాకు జరుగుతున్న సరిహద్దు పోరాటం స్వరూపస్వభావాలను మలయా ప్రధానమంత్రి మూడు ముక్కలలో చక్కగా ఇలా వివరించారు:-" యీపోరాటం భారతీయులకు చైనీయులకు జరుగుతున్న సంఘర్షణకాదు. ప్రజాస్వామ్యంపై చైనా మార్కు కమ్యూనిజం చేస్తున్న దండయాత్రయిది" కేవలం మాటలతోనే కాక అవసరమైన వస్తు సహాయం ద్వారా ఇండియాకు యీవిపత్తులో ఆదుకోవలసిందని ప్రజాస్వామ్యంలో విశ్వాసమున్న వారందరికీ ఆయన విజ్ఞప్తి చేశారు.

....—

### మజ్లిస్ ఇత్తెహాదుల్ ముసల్మీన్

హైదరాబాదు, మార్చి 1

అబ్దుల్ వహీద్ ఒవైసి మజ్లిస్ ఇత్తెహాదుల్ ముసల్మీన్ అధ్యక్షునిగా పోటీలేకుండా ఎన్నికయినారు.

## రాలిపోయిన సూర్యుడు

చీకటులు కమ్ముకొనియున్నకాలములో,
విషాదాన్ని అందిస్తూ,
మహామనిషి, అస్తమయాన్ని
సూచిస్తూ.
రాలిపోయిన సూర్యుడాయన
రాజకీయాకాశంనుండి.
రాజర్షి-మహర్షి-మహామనీషి-
మానవత్వంలో దేవత్వాన్ని సాధించి
మానవలోకంలో, మహాత్ముడు,
అజాత శాత్రవుడు
మిగిలిపోయిన సూర్యుడాయన
రాజకీయలోకంలో.
అదుగో రాలిపోయాడు నైతిక
సూర్యుడు
మళ్ళీ రాజకీయాల్లో వెలుగును
నిరతిమ్మడు
ఆ తేజస్సు శాశ్వతంగా మనమండి
విడిపోయింది
భారతీయుల హృదయాల్లో చీకట
ఇనుపతెరల్ని దించింది.
రాజర్షి, రాజన్ కాబూ కన్నీటి
తర్పణమిదిగో!
తర తరాలనీ చరితను,
స్మరియింతుము మదిలో;
నీవు వదిలిన ధర్మప్రభాన,
పడిపింపును నీ ఆనులను,

### ప్రసిడెంటు కెన్నడీ సంతాప ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 1

భారత మాజీ ఉపరాష్ట్రపతులు డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ మృతికి అమెరికా అధ్యక్షుడు జాన్ ఎఫ్. కెన్నడీ సంతాపాన్ని ప్రకటించాడు. రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్‌కు పంపినసందేశంలో తమ సంతాపాన్ని రాజేంద్రప్రసాద్ కుటుంబానికి తెలుపవలసినదిగా కోరారు.

---

### సవరణ

నిన్నటి పత్రిక మొదటి పేజీలో పడిన చిత్రానికి ప్రక్కన ఉన్న వివరణము దిగువరీతి సవరించి చదువుకోవ ప్రార్థన:

ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి ఇటీవల కొత్తగూడెం బొగ్గు గనుల ప్రాంతాన్ని సందర్శించినప్పుడు విలువైన బొగ్గునిల్వలను పరిరక్షించేందుకుఅమలపరిస్తున్న ఇసుకమేడల పథకాన్ని పరిశీలించినప్పుడు తీసిన చిత్రము.

---

సజాతశాత్రవ తపస్వీ! ఇదే
మా శ్రద్ధాంజలి.

శ్రీ పి.వి. రంగారావు


Statement about ownership and other Particulars about newspaper.

( The Golkonda Patrika - Daily )

Form IV

1. Place of publication — 3-5-820, Hyderguda, Hyderabad (A. P)
2. Periodicity of its Publication — Daily
3. Printer's Name — N. Narotham Reddy M. A.
   Nationality — Indian
   Address — Narayanguda, Hyderabad.
4. Publisher's Name — N. Narotham Reddy M. A.
   Nationality } As above
   Address }
5. Editor's Name — N. Narotham Reddy M. A.
   Nationality } As above
   Address }
6. Name and addresses of individuals who own the newspaper and partners or shareholders holding more than one percent of the total capital.

| Name | Address |
|---|---|
| 1. Raja J. Rameswara Rao | "Green Gates" Hyder |
| 2. N. Narotham Reddy | C/o Golkonda Patrika Hyderabad. |
| 3. K. Lakshmikantha Rao, Deshmukh | Suryapet. |
| 4. R. Raghupathi Reddy | FatheSultan La |
| 5. A. Bala Reddy | No. 492, Jambagh, Hyd'bad |
| 6. N. Rajesham | 51, Zeera, Secundrabad. |
| 7. G. Venkata BhumaReddy, Zamindar | Ankapur, Armoor (P. O) |
| 8. N. Narasimha Reddy | Jamallapally, Mahabubabad |
| 9. Raja Ramdev Rao | Jublee Hills, Hyd'bad |
| 10. Som Bhupal | Fathe Sultan Lane, Hyd'bad |
| 11. K. Venkata Rama Rao | 130, Maredpally, Sec'bad |
| 12. C. Raghotham Reddy | Muralidhar Bagh, Hyd'bad |
| 13. R. Venkata RamaReddy | Lal Takdi, Hyderabad |
| 14. P. Kodanda RamReddy | Jublee Hills, Hyd'bad |
| 15. D. Raja Gopal Reddy | |
| 16. N. G. Reddy | "Green Gates" Hyd'bad |
| 17. Raja Venkata Murali-ManoharRao, Zamindar | Hyderguda, Hyd'bad |
| 18. Ram Kishore | Khammam. |
| 19. R. Raghava Reddy | Agriculturist, Khammam |
| 20. R. Rama Reddy | Yacharam, Nandivanapathi |
| 21. R. RamachandraReddy | Malakpet, Hyd'bad |
| 22. Maharani Saheba | Begumpet, Gadwal House, Hyderabad. |
| 23. Dr. Pulla Reddy | Lalaguda Hospital, Sec'bad |

I, N. Narotham Reddy, hereby declare that the particulars given above are true to the best of my knowledge and belief.

Date: 1st March 1963. (Sd) N. NAROTHAM REDDY.
Signature of Publisher.



## గొప్ప వేలం అమ్మకము

[redacted]

## టెండర్ నోటీస్

కమీషనర్ ఆఫ్ పోలీస్ వలన, సిటిహౌంటెడ్ పోలీస్ హెడ్ క్వార్టర్స్ పేట్లాబురజ్, హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ గుర్తులకొరకై తేది 7-3-1963 న గాని అంతకుముందుగాని సమయము 1 P. M. వరకు సీల్డ్ టెండర్ ఆహ్వానము అదేరోజున 3 P. M. నకు తెరువబడును.

ఈ క్రింద పేర్కొనబడిన వస్తువులు మరియు సిటిపోలీస్ పశువుల కొరకై గడ్డి మాత్రమే సప్లయ్ చేయుటకు సంవత్సరము పొడవున (1963-1964) అనగా ప్రారంభము 1-4-63 నుండి 31-3-1964 వరకు కోరబడుచున్నది.

(1) చెనగలు (2) ఓట్స్ (3) గోధుమపొట్టు (4) బూసవ్ (5) గడ్డి (6) ఉప్పు (7) అవిశ పచ్చిమాంసె (8) మినరల్ మిక్చర్.

టెండర్ ఫారముల కొరకై మరియు యితర వివరముల కొరకు, ఒక రూపాయి చెల్లించి క్రింద సంతకము చేయబడిన వారినుండి సమయము 11 A. M. నుండి 3 P. M. వరకు పనిచేయు రోజులలో పొందవచును.

ఎం. నజీదర్ హుస్సేన్, I. P. S.
డిప్యూటీకమీషనర్ ఆఫ్ పోలీస్,
హెడ్ క్వార్టర్స్, హైదరాబాద్-(ఆం. ప్ర.)



Edited printed and pblished by N. Nrothm Reddy M. A tor the GolkondaPublication Ltd at Golkonda Printing Press Hyderabad ( A. P.)



ఆంధ్రప్రదేశ్ గవర్నర్ ఆవరల్
ఎస్. ఎం. శ్రీ నగేష్ పోషకత్వాన
బ్రిటిష్ కౌన్సిల్
ఆంధ్రప్రదేశ్ నాట్యసంఘం సహకారంతో
సమర్పించు
బ్రిస్టల్ ఓల్డ్ విక్ కంపెనీ వారి ప్రదర్శన
షేక్స్పియర్ మహాకవి రచించిన

హామ్లెట్

1963 మార్చి 15 వ తేదీన సా॥ 6-30 గంటలకు

ఆర్క్స్ అండ్ ది మాన్

( బెర్నర్డ్ షా రచన )

1963 మార్చి 16వ తేదీన సా॥ 6-30 గంటలకు

ఈ రెండు నాటకాలూ
రవీంద్ర భారతి లో
ప్రదర్శింపబడతాయి.

ప్రతిరోజు టికెట్లు: రు. 25/- 10/- 5/- 3/-
ఉదయం 11-00 గంటల నుంచి రాత్రి 8-00 గంటలవరకు
థియేటరులో అన్నిసీట్లకు రిజర్వేషన్ బుకింగ్ ప్రారంభించబడుతుంది

మొదటి రోజు రాబడి
జాతీయ రక్షణ నిధికి
విరాళంగా ఇవ్వబడుతుంది.



హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ సికింద్రాబాద్ డివిజ

## ధాన్యముల రవాణాకు లారీలసప్లయికై టెండరు

కేంద్రగిడ్డంగుల నుండి మునిసిపల్ గోదాములకు ఆహారధాన్యముల రవాణాకై లారీ కంట్రాక్టుదారుల నుండి సీల్డుటెండరులు 8-3-1963 మధ్యాహ్నం 3.00 గంటలకు లోపున కోరబడుచున్నవి.

1. టెండరుదారు నవాబ్‌నగర్ లోని కేంద్రగోదాము నుండి పంపు హౌస్ మరియు లోయిగూడా వద్ద గల మునిసిపల్ గోదాములకు ఒక క్వింటల్ బియ్యము గాని గోధుమగాని చేరవేయుటకు రేటు పేర్కొనవలెను.

2. టెండరుదారు కాచిగూడా స్టేషన్ నుండియు, కాచిగూడా కేంద్రగోదాము నుండియు పంపుహౌస్ మరియు లోయిగూడాల వద్దగల మునిసిపల్ గోదాములకు ఒక క్వింటల్ బియ్యము గాని గోధుమ గాని చేరవేయుటకు రేటు పేర్కొనవలెను.

3. టెండరుదారు నాంపల్లి స్టేషన్ నుంచి పంపు హౌస్ మరియు లోయిగూడాల వద్దగల మునిసిపల్ గోదాములకు ఒక క్వింటల్ బియ్యము గాని గోధుమగాని చేరవేయుటకు రేటు పేర్కొనవలెను.

4. టెండరుదారు సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ నుంచి పంపుహౌస్ మరియు లోయిగూడాల వద్దగల మునిసిపల్ గోదాములకు ఒక క్వింటల్ బియ్యము గాని గోధుమగాని చేరవేయుటకు రేటు పేర్కొనవలెను.

5. టెండరుదారు నిజామ్‌నగర్ గోదామునుంచి పంపు హౌస్ మరియు లోయిగూడాలవద్దగల మునిసిపల్ గోదాములకు ఒక క్వింటల్ చక్కెరనస్తా చేయవేయుటకు, రేటు పేర్కొనవలెను.

6. ప్రతిటెండరు రు. 200/- ధరావతుపైకము మునిసిపల్ ట్రెజరీలో ఇమాట్టిన రసీదుతో జతపరచి యుండవలెను.

టెండరుకు సంబంధించిన ఇతర నిబంధనలు స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్, సికింద్రాబాదుకు ఎదుట గల హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ సికింద్రాబాదు డివిజన్ అసిస్టెంటు ఆసెసర్ మరియు కలెక్టర్ కార్యాలయము మరియు ఆఫీసు వేళలలో తెలిసికొనవచ్చును.

(సం) ఎమ్. ధర్మరాజ్ మాధుర్.
అదనపు కమీషనర్
ఎమ్. సి. హెచ్. సికింద్రాబాద్ డివిజన్.